సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

మణుగూరు టౌన్, దుమ్ముగూడెం, అశ్వారావుపేట రూరల్‌లో

నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

18వ వసంతంలోకి...




బుధవారం 29, జనవరి 2025 | 8 పేజీలు




- ఎమ్మెల్యేలు వార్డు సభ్యుడికి ఎక్కువ సర్పంచ్ పదవికి తక్కువ
- గ్రామసభల్లో పథకాల గురించి ప్రశ్నిస్తే ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ, కేసులు..?
- డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్
- పోలీస్ తూటాలకే భయపడలేదు మీ తాటాకు చప్పులకు భయపడేది ఎవరు
- ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు కాంగ్రెస్ ని ఎండగడతాం
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా, మాజీ ఎమ్మెల్యే మెచ్చా

# పోలీస్ తూటాలకే... జడవలే...

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై రేగా ఫైర్





చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- ప్రస్తుతం జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేల పరిస్థితి వార్డు సభ్యుడికి ఎక్కువ సర్పంచ్ పదవికి తక్కువ అనే చందాగా వాళ్ళ పరిస్థితి ఉందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మంగళవారం చంద్రుగొండలో బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల, సమావేశాన్ని మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావటం కోసం అమలు కానీ హామీలను ఇచ్చి అధికారం చేపట్టిందని ఇచ్చిన హామీలను ప్రజల గ్రామసభ సాక్షిగా నిలదీస్తుంటే వాటికి సమాధానం చెప్పడం చేతకాకుండా ప్రతిపక్ష నాయకులపై దాడులకు పూనుకుంటున్నారని ఇది వాళ్ళ అసమర్ధ పాలనకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని దాడులకు పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు దడిచే ప్రసక్తే లేదని సమానంగా సమాధానం చెప్తామని అన్నారు. 2లో

# పౌల్ట్రీ పరిశ్రమపై వైరస్ విజృంభణ





- పదివేల పైగా బాయిలర్ కోళ్లు మృతి
- కోళ్ల మృతిపై విబిఆర్ఐ బృందం అధ్యయనం
- నమూనాలు సేకరణ ల్యాబ్ కి తరలింపు
- జాగ్రత్తలు పాటించాలని సూచన

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పౌల్ట్రీ పరిశ్రమపై వైరస్ విజృంభిస్తుంది. కోళ్ల ఫామ్ లోని బాయిలర్ కోళ్లకు అంతుచిక్కని వైరస్ బారినపడి మృత్యువాత చెందుతున్నాయి. సాయంత్రం ఆరోగ్యంగా తిరుగాడుతున్న కోళ్లు ఉదయానికి మృతి చెంది కనిపిస్తున్నాయి. పెనుబల్లి మండలంలోని వియ్యం బంజర్ కొండపల్లి ఉప్పయ్య 4 వేల కోళ్లు, కొత్త కారాయి గూడెం గ్రామంలోని బైగాని నాగేశ్వరరావు చెందిన కోళ్ల ఫామ్ లో 6 వేలు కోళ్లు మృతి చెందినట్లు తెలుస్తుంది. 10 లక్షల పైగా పెట్టుబడి పెట్టి పూర్తిగా నష్టపోయామని ప్రాళి రైతు బైగాని నాగేశ్వరరావు ఆవేదన చెందుతున్నాడు. సుమారు పదివేల కోళ్లు మృతి చెందిన వియ్యం బంజర్, కొత్త కారాయి గూడెం కోళ్ల ఫారాలను హైదరాబాద్ వెటర్నరీ బయాలజికల్స్ %ఽ% రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (విబిఆర్ఐ)సిబ్బంది రోగ నిర్ధారణ అధికారులు ఏడి డాక్టర్ బి విజయభాస్కర్ రెడ్డి, ఏడి డాక్టర్ శిరీషలు జిల్లా పశుసంవర్ధక అధికారి జెడి డాక్టర్ వెంకటనారాయణ తో కలిసి కోళ్ల ఫారాలను పరిసర ప్రాంతాలను పరిశీలించి అధ్యయనం చేశారు.

# చెప్పేది ఒకటి.. పెట్టేది మరొకటి



2లో

- అంతా మా ఇష్టం అంటున్న పర్యవేక్షకులు
- గిరిజన విద్యార్థులకు అందని కొత్త మెనూ
- తనిఖీలు మరిచారా?
- పీఓ గారు.. దృష్టి సారించాలి
- వేడుకుంటున్న తల్లి దండ్రులు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్) : దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడం లేదు అన్న చందంగా మారింది మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల పరిస్థితి..... ప్రభుత్వ ఒక మెనూ పెట్టమని ఆదేశిస్తే వసతి గృహ నిర్వాహకులు మరోటి పెడుతున్నారు. విద్యార్థులు సైతం గట్టిగా అడగలేక వారు పెట్టిన దాన్నే తింటూ సరి పుచ్చుకుంటున్నట్లు తెలుస్తోంది.చర్ల మండలంలో మొత్తం ట్రైబల్ వెల్ఫేర్ కు చెందిన వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలతో కలిపి మొత్తం ఐదు ఉన్నాయి.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా పనిచేస్తున్న డా. బోడేపూడి పురంధర్ ను డిప్యుటేషన్ పై ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా ప్రభుత్వం నియమించింది. మంగళవారం డా. బోడేపూడి పురంధర్ ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతల స్వీకరణ అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలిశారు.



## మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి

సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ 2లో

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన రెవిన్యూ అధికారిణి



ఖమ్మం సూర్యా న్యూస్ : ఖమ్మం జిల్లా రెవెన్యూ అధికారిణి గా ఏ పద్మశ్రీ బాధ్యతల స్వీకరణ అనంతరం మంగళవారం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిశారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 29, జనవరి 2025

# పోలీస్ తూటాలకు జడవలే...





మొదటి పేజీ తరువాయి

అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలను, కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ కెసిఆర్ ను బిఆర్ఎస్ నాయకులను ఢీకొట్టే దమ్ము లేక అమలు కాని హామీలు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడమే కాకుండా ఆరు గ్యారెంటీల కార్డు పేరుతో ప్రజలను మోసం చేశారని. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ ల కార్డుల్లో ఎమ్మెల్యేలు మంత్రులు సంతకాలు చేసి ప్రతి ఇంటికి ఇచ్చారని ప్రభుత్వం అధికారంలో రాగానే వందరోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారని. కానీ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు అవుతున్న ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు ఇస్తామని చెప్పి మాట మార్చి గ్రామసభల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రోజుకో మాట పూటకో అబద్ధం మాట్లాడుకుంటూ ప్రజలను అయోమయానికి గుర్తు చేస్తున్నారన్నారు. ఇదే గ్రామ సభలో ప్రజలు తమకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని నిలదీస్తే దానికి సమాధానం చెప్పే ధైర్యం లేని కాంగ్రెస్ నాయకులు దాడులకు పూనుకుంటున్నారు. అందులో భాగంగానే ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులపై దాడులకు దిగటమే కాకుండా తిరిగి ఎస్సీ, ఎస్టీ, అట్రా సిటీ, కేసులు పెడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పొందుపరిచిన 420 హామీలు అమలు చేసేంతవరకు కాంగ్రెస్ పార్టీని ఎట్టి పరిస్థితుల్లో విడిచేది లేదని ప్రజాక్షేత్రంలో ఈ మోసాలను ఎండగడుతూనే ఉంటామన్నారు. తెలంగాణ సాధించుకున్న కేసీఆర్ వారసులుగా మేమందరం ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోలీస్ తూటాలకే భయపడలేదు. మీ కాంగ్రెస్ పార్టీ నాయకుల తాటాకు చప్పులకు భయపడేదని హెచ్చరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిలో గాయపడ్డ మేడా మోహన్ రావు, కొడెం రవి, ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత, జరిగిన ఘటనపై విచారణ చేపట్టారని. మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజా, జిల్లా అధికార ప్రతినిధి సూర్య ప్రకాశ్ రావు, అశ్వరావుపేట మాజీ ఎంపీపీ జి శ్రీరామ్ మూర్తి, మాజీ జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు ధారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, సొసైటీ డైరెక్టర్లు ఉన్నం నాగరాజు, కారం వెంకటేశ్వర్లు, రాందాస్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, జిల్లా నాయకులు మేడ మోహన్ రావు, నరుకుల్ల వాసు, చాపలమడుగు రామరాజు, టౌన్ పార్టీ అధ్యక్షుడు సూరా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, కేలోతు శ్రీనివాస్ నాయక్, గాదె లింగయ్య, మద్దిరాల చినుపిచ్చయ్య, బడికల శ్రావణ్, గుగులోతు ప్రవీణ్ ప్రకాష్, పోశం హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# చెప్పేది ఒకటి..పెట్టేది మరొకటి

మొదటి పేజీ తరువాయి

ఇందులో మండల కేంద్రంలో గల కళాశాల బాలికల వసతి గృహం, పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహాలకు పర్యవేక్షకులుగా ఒక్కరే ఉండడంతో వారు చెప్పిందే వేదం అన్న చందంగా పరిస్థితి తయారైంది. కళాశాల బాలిక వసతి గృహంలో ప్రభుత్వం ప్రకటించిన మెనూ అమలు చెయ్యడం లేదనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు మెనూ గురించి అడిగితే సదరు సంక్షేమ అధికారిణి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక హాస్టల్ కు వార్డెన్ గా మరొక హాస్టల్ కు ఇన్చార్జిగా ఉన్న సదరు వార్డెన్ రెండు వసతి గృహాల నిర్వహణ బాధ్యతలను వేరొకరికి అప్పగించి చుట్టం చూపుగా వారానికోసారి విధులకు హాజరవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం చెప్పిన మెనూను పాటించడకుండా వారి ఇష్టం వచ్చినట్టు మెనూ పెడుతుండడంతో విద్యార్థులు సైతం చేసేదేమీ లేక వారు పెట్టినదానితోనే సరి పెట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం అయితే కళాశాల విద్యార్థులే వారికి నచ్చిన కావాల్సిన కూరగాయలు ఇతర సామాగ్రి తెచ్చుకోవాల్సిన ఉంటుంది అయితే సదరు సంక్షేమ అధికారిణి అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

### ఉండేది కొందరే.... హాజరు అందరికీ

కళాశాల వసతి గృహంలో హాజరు పట్టికలో నమోదు అయిన విద్యార్థుల్లో సగం మంది కూడా వసతి గృహంలో ఉండరని తెలుస్తోంది. పరీక్షల సమయంలో మాత్రమే అందరు విద్యార్థులు ఉంటారని మామూలు సమయంలో మాత్రం కొంతమందే ఉంటారని అయితే సదరు సంక్షేమ అధికారిణి నెలవారీ బిల్లులు మాత్రం అందరూ విద్యార్థులు ఉంటున్నట్లు, తింటున్నట్లు రికార్డ్స్ లో పేర్కొని బిల్లులు డ్రా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఉన్నత అధికారులకు కమిషన్లు సైతం అందుతున్నాయని అందుకే వారు చూసీచూడనట్లు ఉంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### పక్కదారి పడుతున్న బియ్యం?

కళాశాల వసతి గృహం నుండి బియ్యం పక్కదారి పడుతుఃదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పక్కనే ఉన్న ఇండ్లలో ఉంటున్న వారికి వసతి గృహం బియ్యం విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అక్కడ పనిచేసే వంట సిబ్బంది ముఖ్యపాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. పరిసరాల ప్రాంతాలకు ఇది బహిరంగ రహస్యమే అయినప్పటికీ ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం వల్ల గిరిజన బాలికలు పౌష్టికాహారానికి దూరమవుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, జనవరి -28 :** మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించి, చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సమన్వయంతో గ్రామీణ మహిళా ఉత్పత్తులు అమ్మేందుకు వీలుగా మహిళా మార్ట్ ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకత తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని, అమ్మే ఉత్పత్తుల వివరాలు, తయారి విధానం, అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ఫ్లెక్సీ రూపంలో ప్రొడక్ట్ ప్రక్కన ప్రదర్శించే విధంగా చూడాలన్నారు. ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా మార్ట్ లోపల ఫర్నిచర్, ఇతర ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ఫిబ్రవరి 3వ వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్ గ్రౌండ్ అయిన తరువాత మహిళా సంఘాలు వ్యాపార దృక్పథంతో లాభాలు వచ్చే విధంగా నడపాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్ధాల బ్రాండింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, డిపిఎం దర్గయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ పరిశ్రమపై వైరస్ విజృంభణ

మొదటి పేజీ తరువాయి






మృతి చెందిన కోళ్ల నమూనాలు, మృతి చెందిన కోళ్లను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాదు ల్యాబ్ కు తరలించారు. మూడు రోజులు తర్వాత పరీక్షల అనంతరం రిజల్ట్ తెలుస్తుందని తెలిపారు. వైరస్ వ్యాధి నివారణ సాధ్యం కాదని ముందస్తు జాగ్రత్తగా తీసుకోవాలని కోళ్ల ఫారం నిర్వహణకు సూచించారు. వైరస్ బారిన పడి చనిపోయిన కోళ్లను రోడ్డు ప్రక్కన పడ వేయకుండా మూడు అడుగుల లోతు గుంట తీసి సున్నం కలిపి పూడ్చి పెట్టాలని కోళ్ల ఫారం యజమానులకు సూచించారు. వైరస్ ఫారంలలో మొత్తం వ్యాపించి ఉంటుందని పూర్తిగా శుభ్రం చేసుకోవాలని పది కిలోమీటర్ల పరిధిలోని కోళ్ల ఫారం లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపి పలు జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెడి డాక్టర్ వెంకట నారాయణ మాట్లాడుతూ... విబిఆర్ఐ హైదరాబాద్ ఉన్నతాధికారి గోపి ఐఏఎస్ ఆదేశాలతో పెనుబల్లి మండలంలో కోళ్ల ఫారంలో మృతి చెందడం పై అధ్యయనంచేసి కోళ్ల నమూనాలను సేకరించి టెస్టింగ్ కి పంపించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజులు అనంతరం కోళ్లకు మృతికి గల కోళ్లు మృతికి గల కారణాలు తెలుస్తాయని తెలిపారు. వైరస్ కోడి పది కిలోమీటర్ల మేర ప్రభావం చూపుతుందని తెలిపారు. కోళ్లు మరణించిన కోళ్లను తినడం ప్రమాదకరమని అన్నారు. వైరస్ సోకి వరుసగా కోళ్లు మృతి చెందడంతో మండలంలోని కోళ్ల ఫారం నిర్వాహకులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. లక్షల్లో పెట్టుబడి పెట్టి కోళ్లు మొత్తం వరుసగా మృత్యువాత చెందడంతో తీవ్ర నష్టపోతున్నామని వాపోతున్నారు. విబిఆర్ఐ బృందంతో కలిసి సత్తుపల్లి ఏవిహెచ్ డాక్టర్ కె. ప్రదీప్ కుమార్, పెనుబల్లి వెటర్నరీ వైద్యులు వి. సృజన, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో టిడిపికి పూర్వవైభవం తధ్యం

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణలో టిడిపికి పూర్వవైభవం తధ్యమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి రాష్ట్ర నాయకులు కనకాల అనంతరాములు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన సభ్యత్వాల నమోదులో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ అండమాన్ నికోబార్ దీవుల్లో కలిపి సుమారు కోటి 17 లక్షల పైచిలుకు సభ్యత్వాలు నమోదు అయ్యాయని రాష్ట్రంలో భారీ స్థాయిలో సభ్యత్వాలు నమోదు అయ్యాయని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాతనే తెలంగాణలో కొంతమంది పెత్తందారుల చేతిలో ఉన్న పాలన పగ్గాలు నుండి బడుగు బలహీన వర్గాలకు పూర్తి స్వాతంత్ర్యం లభించిందన్నారు. అనంతరం చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత హైదరాబాద్ సిటీ ఎంతో వేగవంతంగా అభివృద్ధి చెందటంలో ఆయన కృషి ఎనలేనిది అన్నారు. అదేవిధంగా సారపాక లోని ఐటీసీ కర్మాగారం ఎన్నికలలో 13 సార్లు ఇప్పటికే ఎన్నికలు నిర్వహించగా ఏడుసార్లు టి ఎన్ టి యు సి ఘన విజయం సాధించిందని ఎనిమిదో సారి జరగనున్న ఈ ఎన్నికలలో కూడా టి ఎన్ టి యు సి మిత్రపక్షాల సహకారంతో ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి నాయకుడు అనంత రాములు చికిత్సకై భారీ వ్యయం తో కూడుకున్న నేపథ్యంలో ఈ విషయాన్ని కూడా పార్టీ నాయకత్వానికి తెలియజేసి సహకరించేందుకు తోడ్పడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం మాజీ అధ్యక్షులు వెలివల దుర్గారావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామిని హరీష్, టిఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు వీరమాచినేని రత్నాకర్ రావు, నాయకులు వడ్లమూడి పూర్ణచంద్రరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు కళ్యాణ లక్ష్మి పతి, నాయకులు కత్తి శీను, వీరమాచినేని నరేష్, చంద్ర రవి, రేగళ్ల శీను, మేదరమెట్ల నారాయణ, రాష్ట్ర మాజీ కార్యదర్శి బత్తిని దుర్గారావు, చంద్ర వీరయ్య, జర బనా సాంబయ్య, ఇటుకల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 29, జనవరి 2025

# కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు జి.యం కార్యాలయం లో ముఖాముఖీ మంగళవారం (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఈ సందర్భముగా యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇల్లందు సెక్యూరిటీ, సివిల్ డిపార్టుమెంటుల నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు, డి.జి.యం.(సివిల్) రవి కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, సాయి స్వరూప్, క్లార్క్స్ రామకృష్ణ, అపర్ణ, సింధు తదితరులు ఉన్నారు.

# సిపిఆర్ఎంఎస్, ఎన్ ఈ హెల్త్ కార్డు తీసుకోండి

## మాజీ ఉద్యోగులకు చివరి అవకాశాన్ని కల్పించిన యజమాన్యం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థలో పనిచేసిన విశ్రాంత ఉద్యోగులు సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డును తీసుకొని ఎడల యాజమాన్యం వారికి చివరి అవకాశాన్ని కల్పించింది. ఈ నెల 31 లోపు సిపిఆర్ఎంఎస్ అభ్యర్థిత్వం పొందటానికి దరఖాస్తు చేసుకొని రూ.60 వేలు చెల్లించి కార్డును పొందాలని ఏరియా జనరల్ మేనేజర్ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఈ విషయాన్ని వివిధ విభాగాల అధిపతులకు తెలియజేశారు. అదేవిధంగా సింగరేణి యాజమాన్యం పదోవ వేజ్ బోర్డు లేదా అంతకుముందు వేజ్ బోర్డులో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కూడా ఈ అవకాశం పొందటానికి అర్హులని ఆయన తెలిపారు.

# నన్ను గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా

## ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవ లో ఉంటా

## పోలోజు సత్యనారాయణ చారి



**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య(మేజర్న్యూస్) –** ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానని, అవినీతి అక్రమాలు, వివాదారహితుడుగా, సెటిల్ మెంట్స్ కుతావు లేకుండా పనిచేశానని పోలోజు సత్యనారాయణ చారి పేర్కొన్నారు. కౌన్సిలర్ గా పదవి కాలం ముగియగానే మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వీడుకోలు సమావేశంలో అయన మాట్లాడారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచానని, సేవకుడిగా పని చేశానని, వార్డుతోపాటు కొత్తగూడెం మున్సిపల్ ప్రజా సమస్యల పరిష్కారం సమగ్ర అభివృద్ధి కోసం పోరాడానని తెలిపారు. కౌన్సిలర్ గా వార్డులో ఎన్నో అభివృద్ధి పనులు సాధించానన్నారు. అన్ని ప్రధాన రోడ్లు, గల్లీ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మాణం పూర్తి చేయటం జరిగిందని, ప్రగతి నగర్ లో ఎన్నో సంవత్సరాలుగా గొల్లగూడెం నుంచి వచ్చే వర్షపు నీరు వల్ల ప్రగతి నగర్ ఇండ్లు మొత్తం మునిగిపోయే విధంగా ఉండేవి స్థానిక ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు సహకారంతో రూ 1కోటి 50 లక్షలు నిధులతో అతి పెద్ద డ్రై న్ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. రైల్వే కట్టపై కొత్త కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గవర్నమెంట్ స్కూలుకు పిల్లలకు టాయిలెట్స్, ఫ్యాన్లు, వాష్ బేషన్స్ చుట్టు ప్రహరి , గేటు ఏర్పాటు చేశామన్నారు. కిన్నెరసాని మంచినీళ్లను ప్రతిరోజు టైం ప్రకారంగా అందించాలని పోరాడుతూనే.. వార్డులో రెండు పవర్ బోర్లు ఏర్పాటు చేశామన్నారు. కరెంటు సమస్యల పరిష్కారానికి కొత్తగా 40 కరెంటు పోల్స్, సుమారు 50 కొత్త లైట్లు వేయించడం ట్రాన్స్ ఫార్మర్స్ఏర్పాటు చేసి లోవోల్టేజి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఉజ్వల గ్యాస్ కనెక్షలను అర్హులైన18మందికి ఇప్పించటం జరిగిందన్నారు. అంతేగాకుండా కరోనా కష్టకాలంలో నిత్యవసరాలు, మందులు పంచడంతోపాటు బ్లీచింగ్, స్ప్రే ,చేపిస్తూ ప్రజలకు అండగా ఉన్నానన్నారు. భవిష్యత్తులో పదవి ఉన్న లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనుల సాధన కోసం జనహృదయనేత సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అండదండలతో. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్పాషా సహకారంతో తన శక్తి వంచన లేకుండా ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు.

# సీతారామ ప్రాజెక్ట్ నీళ్ల కోసం నడుం బిగించిన అఖిలపక్షం

## సీఎం అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డి కి ప్రాజెక్ట్ స్థితిగతులను వివరించిన అఖిలపక్ష నేతలు

## ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ రైతాంగానికి గోదావరి నీటిని అందించడమే లక్ష్యం




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల రైతాంగానికి అందించడమే లక్ష్యంగా పెట్టుకొని అఖిలపక్ష నేతలు నడుం బిగించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం దేవరకొండ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, గోపగాని శంకర్రావు, తాళ్లూరి కృష్ణ, బండారి మోహన్రావులు మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్ వెళ్లిన అఖిలపక్ష నేతలుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారుడైన వేం నరేందర్ ను కలిసి ప్రాజెక్ట్ స్థితిగతులను వివరించారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు మొదటి దశని విస్మరించి రెండో దశను ప్రభుత్వం చేపట్టి చివరకు ప్రాజెక్టు ఉద్దేశాన్ని నీరు కార్చారని, ద్వంద విధానాలను పాటించి నాటి ముఖ్యమంత్రి స్వయంగా రోడ్లపాడు, రుక్మ తండా మధ్యలో పెద్ద సభను పెట్టి చివరికి తమ ఇష్టానుసారంగా ప్రాజెక్టు డిజైన్ మార్చారని వారు ఆయనకు తెలిపారు. రెండవ దశలో నీటిని అశ్వరావుపేట మీదుగా తీసుకువెళ్లి ఆంధ్రాలో కలిపారని, ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, వైరా అలాంటి నియోజకవర్గాలకు చెందిన చిన్న సన్నకారు రైతులకు అవసరమయ్యే ఈ ప్రాజెక్టును నిలుపుదల చేసి తీరని అన్యాయాన్నిచేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు అఖిల పక్షంగా ఏర్పడి స్థానిక ఎమ్మెల్యేలను, మంత్రులను కలిసి వినతి పత్రాలను సమర్పించినట్లు వారు తెలిపారు. తమ వాదనలను విన్న ప్రభుత్వ సలహాదారు ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి నివేదికను పంపవలసిందిగా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆదేశించారని వారు తెలిపారు. జరిగిన లోటుపాట్లను గత ప్రభుత్వంలో చేసిన ప్రాజెక్టు డిజైన్ అలాట్మెంట్ పూర్తి చేయాలని కోరడం జరిగిందని, బయ్యారం పెద్ద చెరువులోకి నీళ్లు అందించడం రోల్లపాడు రూప్ల తండా చెరువుని పెద్ద రిజర్వాయర్ గా ఏర్పాటుచేసి మారుమూల ఉన్న గుండాల లాంటి ప్రాంతానికి కూడా నీరు అందించవచ్చునని, అదేవిధంగా తులారం ప్రాజెక్టు స్థాయిని పెంచి నీటి సరఫరా చేయడం ద్వారా ఆయా ప్రాంతాల్లోని పలు గ్రామాలకు సీతారామ ప్రాజెక్టు నీరు అందించవచ్చునని అఖిలపక్ష ,రాజకీయ, రైతు సంఘాలు కమిటీ కన్వీనర్,మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య సారధ్యంలో అఖిలపక్ష ప్రతినిధులు ప్రభుత్వానికి వివరించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భాసా శ్రీను వాస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, మన్యం మోహన్ రావు, షేక్ వలి, న్యూ డెమోక్రసీ ఇల్లందు పట్టణ కార్యదర్శి బియ్యాన్ని కాంతారావు, కొత్తపల్లి సాంబమూర్తి,బజారు అంజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 25వ వార్డు ప్రజల ఆదరణ మరువలేనిది

## ప్రజా సమస్యలను పరిష్కరించాం

## శక్తి వంచన లేకుండా అభివృద్ధికి కృషి చేశా

## తమను గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటాం

## తాజామాజీ కౌన్సిలర్ సాహెరబేగం, యూసుబ్




**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్న్యూస్)–** 25వ వార్డు ప్రజల ఆదరణ మరువలేనిదని తాజామాజీ కౌన్సిలర్ సాహెరబేగం పేర్కొన్నారు. కౌన్సిలర్గా పదవి కాలం ముగియగానే మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వీడుకోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. పదవి ఉన్న లేకపోయినా తాము ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనుల కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. తమ కుటుంబానికి అండదండలుగా ఉంటున్న ప్రజలకు మరింత సేవలు అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులులో ఉంటామన్నారు. అవినీతి అక్రమాలు,వివాదాలకు,సెటిల్ మెంట్స్ కు తావు లేకుండా పనిచేశామన్నారు. ప్రజల ఆశీర్వాదమే తమకు శ్రీ రామ రక్ష అని భావిస్తుంటామన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచామని, సేవకురాలిగా పని చేశామన్నారు. వార్డుతోపాటు కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సమగ్ర అభివృద్ధి కోసం పోరాడామన్నారు. కౌన్సిలర్గా వార్డు అభివృద్ధికి సాధించిన పనులు తాము చెప్పుకోనక్కరలేదని ఆ విషయాలన్ని ప్రజలందరికి తెలుసునన్నారు. వార్డులో అన్ని ప్రధాన రోడ్లు, గల్లీ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మాణం పూర్తి చేయటం జరిగిందన్నారు. కిన్నెరసాని మంచినీళ్లను ప్రతిరోజు టైం ప్రకారంగా అందించాలని పోరాడుతూనే.. వార్డులో 4 పవర్ బోర్లు వేయించి కిన్నెరసాని నీరు రానప్పుడు సదరు బోర్లు ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించామన్నారు. కరెంటు సమస్యల పరిష్కారానికి కొత్తగా 40 పోల్స్, 6 ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయించి లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాగలిగామన్నారు. పేద వారికి డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్ లు అర్హులందరికీ ఇప్పించామన్నారు.

## యూసుబ్ కౌన్సిలర్ గా ఎంతో అభివృద్ధి చేసారు..

ఇది ఇలా ఉండగా గత కౌన్సిల్లో తన భర్త కౌన్సిలర్గా ఉన్న హయాంలో హనుమాన్ టెంపుల్ ఎదురుగ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయించడం జరిగిందన్నారు. అలాగే ఆరోగ్య లక్ష్మి కేంద్రాలు నిర్మించడం జరిగిందని, ఈ కౌన్సిల్లోని పెద్దలు ఆపి ఉంచిన వ్యాయమశాల స్థలంలో ఇంకోక కమ్యూనిటీ హాల్ సాధించామని అది ఇప్పుడు నిర్మాణంలో ఉందన్నారు. ఏదేమైనా ఇంట్లో గృహిణిగా ఉన్న తన పై నమ్మకంతో తన భర్త యూసుబ్ తనను కౌన్సిలర్ నిలపెట్టి గెలిపించిన ఆయనకు వారి స్నేహితులు, అభిమానులు, నన్ను గెలిపించిన ప్రజలకు పేరు పేరున ధన్యవాదములను వినమృతతో తెలుపుతున్నాను. రాజకీయాలు అంటే ప్రజా సేవ అని,పేద ప్రజల హక్కుల సాధన కోసం కృషి చేసేందుకు సిపిఐ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ప్రజాసమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్యే ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాల సహకారం తో పరిష్కారం చూపుతామని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

# కామేపల్లి మండలం సమస్యలపై ఖమ్మం కలెక్టర్తో చర్చించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** కామేపల్లి మండలం ఇల్లందు నియోజకవర్గ పరిధిలో ఉన్నప్పటికీ జిల్లా పరంగా ఖమ్మం ఉండడంతో అక్కడి సమస్యలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్తో ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులైన అందరికీ వర్తించేలా చూడాలని, ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను కులంకుశంగా పరిశీలించి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఆయన కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా మండలంలో మంజూరైన అభివృద్ధి పనులు శరవేయంగా జరిగేందుకు తగు చర్యలు తీసుకోవాలని, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అధికారులతో చర్చించి ఏర్పాట్లు చేయాలని కనకయ్య కోరారు.

# కాంగ్రెస్ నిరుపేద వ్యవసాయ సాగు రైతుల ప్రభుత్వం





### శాసనసభ్యులు కోరం కనకయ్య.
### ఇల్లందులో ఎడ్ల బండ్ల తో రైతుల ర్యాలీ
### రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతన్నల పాలాభిషేకం

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)–** కాంగ్రెస్ నిరుపేద వ్యవసాయ సాగు రైతుల ప్రభుత్వమని ,వ్యవసాయం సాగుచేసే పేద రైతులకు అండగా ఉంటూ రైతుబంధు రైతు భరోసా ఇచ్చే, కల్పించే ప్రభుత్వమని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. రైతులకు అన్ని రకాలుగా సహాయపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉన్నామంటూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గంలోని రైతులందరూ పట్టణంలో ఎడ్ల బండ్లతో ర్యాలీ నిర్వహించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన రైతన్నలు తమ ఎడ్లబండ్లతో గోవింద సెంటర్ నుండి కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, జగదాంబ సెంటర్,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.సన్న బియ్యం పండించిన రైతుకు ప్రతి క్వింటాకు రూ 500 బోనస్ ఇవ్వడంతో రైతు అత్యధిక ఆదాయం పొందుతున్నాడని తెలిపారు.అంతేకాక రైతుబంధు, రైతు భరోసా, రేషన్ కార్డులు, పెన్షన్ లు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్తు ఇచ్చి రైతులను కాపాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఆయన అన్నారు. రైతు భరోసాతో సాగు చేసే రైతులకు ఎకరాకు రూ 6వేలు చొప్పున పెట్టుబడి సాయం జమ చేస్తుందన్నారు. సాగుకు యోగ్యం కానీ సాగు చేయని భూములకు గత ప్రభుత్వం వలె రైతు భరోసా ఇవ్వదన్నారు. నిజమైన పేద రైతులకి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ సహాయం అందుకుంటున్న రైతన్నలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలాభిషేకం చేయడానికి ముందుకు వచ్చిన రైతన్నకు ఎమ్మెల్యే కోరం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డా డానియల్, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, మండల వైస్ ఎంపీపీ మండల రాము, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బడుగు సాంబమూర్తి, పింగళి నరేష్, అక్షిరాజు గణేష్, కాకాటి భార్గవ్, ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ జానీ, అక్తర్, మహిళా పట్టణ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, మేదరి నిర్మల, వరలక్ష్మి మేడం, బానోతు శారద, బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి, సుదిమల్ల మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, ఎట్టి హరికృష్ణ, అరేమ్ కిరణ్, ఎంపిటిసి సురేందర్, మాజీ ఎంపీటీసీ కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీపీ మోకాళ్ళ వెంకటమ్మ, న్యాయవాది సువర్ణపాక సత్యనారాయణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గూడా బాబురావు, రాయిశెట్టి పోషం, మూడ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్‌పై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

### మండల అధ్యక్షులు కాక రమేష్



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రజా గాయకుడు గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని,బండి సంజయ్ వెంటనే గద్దర్ కుటుంభ సభ్యులకు, వారి అభిమానులకు క్షమాపణలు చెప్పాలని దమ్మపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. 1969 నుండి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనీ తన గళాన్ని వినూత్న శైలిలో గట్టిగా వినిపించిన కళాకారుడు తెలంగాణ ప్రజా కవి గద్దర్ అని అన్నారు. తెలంగాణ ప్రజల నైతిక విలువలను కాపాడుటకు బదుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడి అనేక ఉద్యమ పోరాటాలలో తన దైన శైలిలో కింద గోచి,దోతి, పైన గొంగళి, చేతిలో కర్ర దానికి ఎర్రని జెండా కట్టుకొని పాల్గొన్నటువంటి పోరాట యోధుడు తెలంగాణ ప్రజా కవి, కళాకారుడు గద్దర్ అని కొనియాడారు. కుటుంబ నియంత్రణ, పారిశుధ్యం వంటి అనేక సామాజిక విషయాల గురించి ఆయన బుర్రకథలను తయారు చేసుకొని ప్రదర్శించి రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పిస్తూ గొప్ప సామాజిక స్పృహ కలిగి అనేక పాటలు రాసి అనేక వేదికలలో పాటలు పాడిన గొప్ప గాయకుడన్నారు. విప్లవ రచయితల సంఘం ద్వారా ప్రజలను ఎంతగానో చైతన్య పరిచారని, ఇలాంటి చరిత్ర కలిగిన గద్దర్ పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం తగదని హితవు పలికారు. తక్షణమే తెలంగాణ ప్రజాకవి గద్దర్ పై చేసిన అనుచిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, గద్దర్ కుటుంబసభ్యులకు, వారి అభిమానులకు భహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.

# ఫిబ్రవరి 2న పాల్వంచలా టిపిజిపిడబ్ల్యూయు మహాసభ

### జిల్లా మహాసభలను జయప్రదం చేయండి
### టీపీజీపీడబ్ల్యూయూ జిల్లా కార్యదర్శి గోపాలరావు పిలుపు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** ఫిబ్రవరి 2న పాల్వంచ పట్టణంలో జరుగనున్న తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్(టిపిజిపిడబ్ల్యుయు)జిల్లా 2వ మహాసభలను జయప్రదం చెయ్యాలని టియుసిఐ అనుబంధ టిపిజిపిడబ్ల్యూయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదుల పురం గోపాలరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీల్లో 60 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారని, 2021 సంవత్సరం పిఆర్సీ నివేదిక ప్రకారం అన్నిరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ముప్పై శాతం పిటిమెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 60 ను విడుదల చేసిందని గోపాలరావు తెలిపారు.రాష్ట్రంలో మున్సిపాలిటీలలో విధులు నిర్వహిస్తున్న నైపుణ్యం కలిగిన వారికి 24,500, సెమి,అన్ స్కిల్డ్ పారిశుధ్య కార్మికులకు 22,100,18000 వేతనాలను అమలు చేసారని వెల్లడించారు. గ్రామ పంచాయితీల్లో జీవో 60 అమలు చేయకపోవడంతో కార్మికులకు రూ 9,500 ల తక్కువ వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్నే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తోందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు పని భద్రత కల్పించాలని, న్యాయమైన వేతనాలను అందించాలని డిమాండ్ చేసారు.గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యల సాధన కోసం ఫిబ్రవరి 2న పాల్వంచ కేంద్రంలో జిల్లా మహా సభలను జరుపుతున్నామని గోపాలరావు తెలిపారు.ఈ మహాసభలకు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం,టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, యాకుబ్ షావలి హాజరౌతారన్నారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలలో పారిశుధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గోపాలరావు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజశేఖర్, రాయల సిద్దు, తెల్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెచ్చ నాగేశ్వరరావు వ్యాఖ్యలను ఖండించిన ఏసుమణి



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–** బెండలపాడులో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మెచ్చ నాగేశ్వరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులను గుండాలని రౌడీలని సంబోధించడాన్ని దిశా కమిటీ సభ్యురాలు ఏసు మని తీవ్రంగా ఖండించారు. మెచ్చ నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులను నియోజకవర్గ నాయకులను రోడ్లమీద తిరగనివ్వనని ఆయన గుండా గిరిని ప్రదర్శిస్తున్నారన్నారు. గ్రామాల్లో సక్రమంగా జరుగుతున్నటువంటి ప్రజా సంక్షేమ పాలనను అడ్డుకుంటూ బిఆర్ఎస్ నాయకులు గుండా గిరిని ప్రదర్శిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను గుండాలని, రౌడీలను గాని సంబోధిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మెచ్చ నాగేశ్వరావు మాటలను వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# మానవత్వం పరిమళించిన వేళా



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సభ్యురాలు ఏసు మణి, సేవరత్న అవార్డు గ్రహీత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు మానవత్వం చాటుకున్నారు. మండలపరిధిలోని రాచూరు పల్లి పంచాయతీ లాచ్చాపురం గ్రామంలో రావూరి రాంబాబు అనే వ్యక్తి తలలో రక్తం గడ్డ కట్టి ఫిట్స్ వస్తూ మంచంలో ఉంటున్నాడు. అలాంటి వ్యక్తిని వీరు గుర్తించి హాస్పిటల్ ఖర్చుల కొరకు ఏసు మణి ఆర్థిక సహాయాన్ని, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, బియ్యం అందించారు. ఈ క్రమంలో సహాయం చేరిన వారికీ ఆ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఇశ్రాయేలు ,పాస్టర్ శ్యాం బాబు, పాస్టర్ జోసఫ్, మల్కారం ఎంపీటీసీ నాయుడు శ్రీను, లచ్చాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీను, వెస్లీ, వంశి, సునీల్, హెయిర్ స్టైల్ పుల్లారావు, గ్రామస్తులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులకు డిప్యూటీ తహసీల్దారుగా పదోన్నతి




**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వాపురం మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు రెవెన్యూ అధికారులకు డిప్యూటీ తహసీల్దారుగా పదోన్నతి లభించింది. మండల రెవెన్యూ కార్యాలయంలో యుడిసిగా బాధ్యతలు నిర్వహించిన మైపత్తి రాజేశ్వరరావు, అలాగే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న వట్టం కాంతయ్య డిప్యూటీ తహసీల్దారులుగా పదోన్నతి లభించింది. మైపత్తి రాజేశ్వరరావు తన వృత్తిపట్ల ఉన్నతమైన అంకితభావంతో, మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేశారు. యుడిసిగా ప్రజల అవసరాలకు తగిన సేవలు అందించడం ద్వారా ఆయన ప్రత్యేకమైన గుర్తింపు పొందారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గా తన దక్షతను మరింత మెరుగుపరుచుకున్నారు. మండలానికి ఆర్ఐగా వచ్చిన వట్టం కాంతయ్య తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, రెవెన్యూ విభాగంలో సేవలందించిన క్రమంలో ఆయనకు ఈ పదోన్నతి లభించింది.ఈ నేపథ్యంలో మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పదోన్నతి అనంతరం ఇద్దరు అధికారులు ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లనున్నారు.రాజేశ్వరరావు, కాంతయ్యల సేవలను గుర్తించి, వారికి లభించిన ఈ పదోన్నతులు ఇతర అధికారులకు ఆదర్శప్రాయంగా నిలిచాయి.

# వ్యాధుల పట్ల కళా ప్రదర్శనలతో చైతన్యం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

ఆరోగ్య మిషన్ కళా జాతరసాంస్కృతిక కళా ప్రదర్శనలతో పలు వ్యాధుల పై అవగాహన కార్యక్రమాలు పెనుబల్లి మండలంలో నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలతో పెనుబల్లి మండలం లో మంగళవారం లంకసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని టేకులపల్లి, ఏరుగట్ల, భవన్నపాలెం, గ్రామాలలో నిర్వహించారు.సతీష్, పుల్లారావు కళా బృందం చే జానపద ప్రదర్శనలతో అవగాహన కల్పించారు. ఈ పెనుబల్లి మండల వైద్యాధికారి చింతా కిరణ్ కుమార్ మాట్లాడుతూ మాత శిశు ఆరోగ్యం, 102వాహనాల ప్రాముఖ్యత, పరిసరాల పరిశుభ్రత, ఎయిడ్స్, ఇతర రుగ్మత ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే విధంగా గ్రామాలలో సాంస్కృతిక కార్యక్రమాలతో కళా జాతర నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనేక రకాల వ్యాధుల పట్ల ప్రజలను చైతన్య పరచి ముందస్తు జాగ్రత్త లు వైద్య ఆరోగ్య శాఖ అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా మాస్ మీడియా డెమో



సాంబశివ రెడ్డి, హెచ్ఈ ఓ శ్రీనివాస్రావు, ఏఎల్ హెచ్ పీ సౌజన్య, ఏఎన్ఎంలు మంగతాయమ్మ, నాగమణి కళాకారులు ఆరంపల సతీష్ కళాబృందం పాతకోటి నరసరావు, చేకూరి నాగేశ్వరరావు నారాటి చంద్రమోహన్ కొమ్మురమ్మ పెద్దపాక రాము పాల్గొన్నారు.

# పీఆర్‌టీయూ విజయంతోనే సమస్యల పరిష్కారం

## – పీఆర్‌టీయూ తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పింగిలి

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 28 :



శ్రీపాల్‌రెడ్డి విజయంతోనే ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలు పరిష్కారమవుతాయని మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి, సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పి.వెంకటరెడ్డి తెలిపారు. మండలంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాను సంఘం అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఉపాధ్యాయులకు బదిలీల్లో కౌన్సెలింగ్ విధానం ప్రవేశపెట్టేలా కృషి చేశానని, ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో అప్రెంటిస్ కాలానికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇప్పించానని గుర్తు చేశారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావుతో పాటు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాకాల రమేష్, షేక్ చాంద్ సాహెబ్ రాష్ట్ర బాధ్యులు యం.డి మౌలాని, పఠాన్ రహీం, జిల్లాబాధ్యులు బొబోలు శ్రీనివాసరావు, బీరవల్లి శ్రీనివాసరావు, మండల బాధ్యులు పోట్రు మధుసూదన్ రావు, యం వీ కె జ్యోతి,సీనియర్ సభ్యులు చిత్తలూరి సోమేశ్వరరావు,ముత్తమాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొరిపల్లి శ్రీనివాస్‌కు "డాక్టరేట్"

## –"వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్" ద్వారా చేసిన సేవలకు "న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ" నుండి డాక్టరేట్ ప్రధానం




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో సోమవారం డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. "వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్" ద్వారా చేసిన సేవలకు గాను గుర్తింపునిచ్చి న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ ఫౌండర్ బిషప్ పాలంగి జోసెఫ్ వారి ద్వారా కొరిపల్లి శ్రీనివాస్ కు డాక్టరేట్ ను ప్రధానం చేసినారు. కొరిపల్లి శ్రీనివాస్ ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలం, పాతలింగాల గ్రామానికి చెందిన కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మల 13వ సంతానంగా జన్మించారు. చదువుల నిమిత్తం ఖమ్మం వెళ్లి స్థిరపడి, జహీర్ పుర గుట్టలబజార్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. కొరిపల్లి శ్రీనివాస్ కు ముగ్గురు సంతానం. ఇద్దరు ఆడపిల్లలు ఒక బాబు. రెండవ సంతానం కూతురు వేద సంహిత ఐదు సంవత్సరాల క్రితం మరణించినారు. ప్రేమగా పెంచుకున్న కూతురు చనిపోవడంతో ఆమె పేరు మీద సహాయం చేయాలని "వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్" ఏర్పాటుచేసి ఆ ట్రస్టు ద్వారా చేసిన సేవలకు గాను గుర్తింపునిచ్చి "న్యూలైఫ్ థియలాజికల్ యూనివర్సిటీ" నుండి "యూనివర్సిటీ ఫౌండర్ బిషప్ పాలంగి జోసెఫ్" ద్వారా కొరిపల్లి శ్రీనివాస్ కు డాక్టరేట్ ను ప్రధానం చేసినారు. డాక్టరేట్ ప్రధానం చేసిన బిషప్ పాలంగి జోసెఫ్ వారికి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... డాక్టరేట్ ప్రధానంతో మరింత సేవలు చేయుటకు బాధ్యతను పెంచిందన్నారు. కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మ, వేద సంహిత (కెవివి) మెమోరియల్ ట్రస్టు ద్వారా వారి జ్ఞాపకార్థంగా సేవ చేయటం, తద్వారా మంచి గుర్తింపురావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

# ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రికి పాలాభిషేకం..

## –చిన్నగోపతి ప్రజల్లో ఎనలేని సంతోషం..



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

తెలంగాణ ప్రజలకు ఎన్నికలముందు ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హత వున్న ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తుందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క నాయకత్వంలో ఈ రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు,పీసీసీ సభ్యులు వడ్డే.నారయనరావు అభిప్రాయం వ్యక్తం చేశారు.పైలెట్ ప్రాజెక్టు(ఆదర్శ గ్రామం)కింద మండలంలోని చిన్నగోపతి గ్రామాన్ని ఎంపిక చేయటం పట్ల గ్రామస్తులు ఎనలేని సంతోశాన్ని వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు ,రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామన్న ముఖ్యమంత్రి ఎనుముల. రేవంత్ రెడ్డి చెపినమాటకు కట్టుబడి గణతంత్ర దినోత్సవ రోజున చిన్నగోపతి గ్రామానికి చెందిన 37మందికి ఇందిరమ్మ ఇళ్లు 78 మందికి ఆత్మీయ భరోసా,41మందిని రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి మంజూరు పత్రాలను ఉప ముఖ్యమంత్రి మల్లు.బట్టి విక్రమార్క చేతులమీదుగా అందిస్తామన్నారు .గోపతి రెవెన్యూపరిధిలో సాగుచేస్తు అనువైన 3816ఎకరాలను గుర్తించి 1630 రైతులకు రైతు భరోసా 2,29,33,195 కోట్లరూపాయలను రైతు ఖాతాలో జమ అయిందని తెలిపారు.ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యంలో జిల్లాలోని వ్యవసాయ మంత్రి తుమ్మల.నాగేశ్వరావు,రెవిన్యూ మంత్రి పొంగులేటి.శ్రీనివాసరెడ్డి వైరా ఏం ఎల్ ఏ మాలోతు.రాందాస్ నాయక్ ఆశీస్సులతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించుటకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఆదర్శ గ్రామంగా చిన్నగోపతి నీ ఎంపిక కు సహకరించిన వైరా ఏం ఎల్ఏ రాందాస్ నాయక్ కు చిన్నగోపతి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నుండి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలభిషేకం కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి పంచాయితీ మాజీ సర్పంచ్ నల్లమోతు.భద్రయ్య, చిన్నగోపతి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సొసైటి డైరెక్టర్ పొట్లపల్లి.శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ లు సవళ్ల.ముత్తయ్య,జిల్లా. మహేష్, తడికమల్ల.కాటయ్య,మాజీ వార్డ్ నెంబర్ అంగిరిక.ఆదినారాయణ, అల్లూరి.హనమయ, గొర్రెముచు.జాన్ మార్క్, తడికమల్ల.వెంకట్,సవళ్ల. నాగేశ్వరావు,పగడాల.నగేష్,జిల్లా మహేష్,కాంతయ్య,పురుషోత్తం, రాంబాబు, ఏకేశ్వరావు,మనెమ్మ ,బీరమ్మ,జయమ్మ,త్రివేణి,కవలమ్మ పాల్గొన్నారు.

# హెచ్ వన్ ఐఎన్టీయూసీ డైరీ ఆవిష్కరణ

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్



తెలంగాణ వైద్య ప్రజా ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం హెచ్1 ఐఎన్టి యుసి యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ జరిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికై ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు. విధుల పట్ల ఉద్యోగులంతా కలిసికట్టుగా పనిచేసే జిల్లాకు, రాష్ట్రానికి దేశంలో మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధికారులు జిల్లా ఇమినైజేషన్ అధికారి చందు నాయక్, జిల్లా మలేరియా అధికారి వెంకటరమణ , జిల్లా పాలన అధికారి మోతియా నాయక్ , డాక్టర్ బాబు రత్నాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం సుదర్శన్ గారు, రాష్ట్ర జాయింట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి నాగేశ్వరరావు జిల్లా అధ్యక్షులు వి కృష్ణా రావు గారు సెక్రటరీ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, నిర్మలా జ్యోతి ,ట్రెజరర్ శివ, సభ్యులు జ్యోతిరత్న, జానకి, రాజ్యలక్ష్మి కృష్ణవేణి రామకృష్ణ, గీత, రాజేశ్వరి, సుజాత, రేణుక, రాజమ్మ, బషీర్, బేగం, లలిత తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నాలెడ్జ్ ఎక్స్ పో కార్యక్రమం

## –ముఖ్య అతిథిగా పాల్గొన్న మట్టా దయానంద్ విజయకుమార్

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



సత్తుపల్లి నందు ఘనచరిత్ర కలిగిన జేవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) నందు ఘనంగా నాలెడ్జ్ ఎక్స్ పో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల 50వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సత్తుపల్లి పరిసర ప్రాంతంలో గల ప్రభుత్వ ప్రైవేట్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఒక కొత్త జ్ఞాన ప్రపంచంలోకి ఆహ్వానించటం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చటం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాలప్రిన్సిపల్ డా ఎన్. గోపి అధ్యక్షత వహిస్తూ స్థానికంగా అన్నీ వసతులు కలిగిన జేవిఆర్ ప్రభుత్వ కళాశాలలో చేరి తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని అన్నారు. స్థానిక నాయకులు కళాశాల పూర్వ విద్యార్థి మరియు ముఖ్య అతిథిమట్టా దయానంద్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి క్రీడలు సంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పోటీలలో గెలుపొందిన విజేతలకు మట్టా దయానంద్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.

# ఘనంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ చంద్రకళ వివాహ వార్షికోత్సవ వేడుకలు

## -వికలాంగుడికి ఆర్థిక సహాయం



వైరాసూర్యమేజర్ న్యూస్::

వైరా కు చెందిన షేక్. ఇబ్రహీం నిరుపేద వికలాంగుడికి గ్రేట్ విజన్ క్లబ్ వైరా లయన్స్ క్లబ్ వైరా సంయుక్త ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ పీఎంజేఎఫ్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చంద్రకళ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా 5000 రూపాయలను మురళీకృష్ణ హాస్పిటల్ లో అందించారు ఈ సందర్భంగా డాక్టర్ కాపమురళీకృష్ణ మాట్లాడుతూ క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యంలో మా పెళ్లి రోజు వేడుకలు జరుపుకోవడం మా దంపతులకు ఆనందంగా ఉందని అన్నారు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందిస్తు లయన్స్ క్లబ్బుల ద్వారా ఎంతోమంది అండగా ఉంటూ సేవలందిస్తున్న మీ దంపతుల సేవలు ప్రజలు మరువలేరని అన్నారు ఇంకా మరెన్నో మీ అత్యున్నత సేవలు అందించాలని వారన్నారు అన్యోన్యమైన మీ దాంపత్యం ఇలాగే కొనసాగాలని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మీ దంపతులకు మీ కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు అనంతరం రెండు క్లబ్బుల అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదలను నిరుపేదలను వికలాంగులను ఆదుకుంటూ పేద విద్యార్థులను పై చదువులకు ఆర్థికంగా సహాయపడుతూ గత 18 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారని ఆ భగవంతుడి ఆశీస్సులతో మీ దంపతులు ఇంకా అనేక సేవలు అందించాలని ఆకాంక్షించారు అనంతరం కేక్ కటింగ్ చేసి మురళీకృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు క్లబ్ సభ్యులందరూ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన సభ్యులందరికీ మురళీకృష్ణ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లయన్ లగడపాటి ప్రభాకర్ రావు క్లబ్బు సెక్రెటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ గ్రేట విజన్ క్లబ్ సెక్రటరీ జాల పుల్లారావు జాల మహాలక్ష్మి మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బుల సభ్యులు రాయపూడి వెంకటేష్ పోలా శ్రీనివాసరావు గంగవరపు కిషన్ రాయి మురళీకృష్ణ హాస్పిటల్ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

# మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



వైరాసూర్యమేజర్ న్యూస్:

వైరా మున్సిపాలిటీ లోని మంగళ వారము మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు ఇచ్చినందు కుగాను వైరా ప్రజలు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం పాలాభిషేకం కేక్ కటింగ్ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు మరియు బాణాసంచా స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తిగనం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు ఫమ్మి తిరుమలరావు మరియు వెంకట్ కర్న తిరుమలరావు రవి కన్నెగంటి ఉసేను పూర్ణ కంటి రామారావు వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

# లక్షల డప్పులు వేయి గొంతులసభ జయప్రదం చేయండి



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:

ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నలక్ష డప్పు లు-వెయ్యిల గొంతుల సభను విజ యవంతం చేయాలని ఎంజేఎఫ్ (మాదిగ జర్నలిస్టుల ఫోరం)జాతీయ సలహాదారుడు జి.దేవేందర్ కోరారు. మంగళవారం ఖమ్మం రూరల్ నందు ఎంజేఎఫ్ పాలేరు అధ్యక్షుడు మట్టే దేవేందర్ అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గం,ముదిగొండ మండలాల సన్నాహక సమావేశంలో ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు రామారావు,జిల్లా అధ్యక్షులు చేరుకుపల్లి శ్రీనివాస్ తోకలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ..ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునందుకుని, గూడేల నుంచి కదిలే ప్రతి ఒక్కరు డప్పు చేతబట్టి కదలాలన్నారు.మాదిగ జాతి బిడ్డలు వేలాదిగా తరలి వచ్చి లక్ష డప్పులు-వెయ్యిల గొంతుల కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ రూపొం దించారు. రాష్ట్ర నాయకులు గుద్దేటి రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్టీ.కర్ణ,జిల్లా సభ్యులు ఎం.నాగరాజు,సహాయక కార్యదర్శి బార్గవ్, పాలేరు ప్రధాన కార్యదర్శి పోలెపొంగు నాగరాజు,వడ్లమూడి వెంకటేశ్వర్లు,ఇరుగు శ్రీను,సైదులు,వీరకుమార్, ప్రవీణ్, పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సమస్యలపై రాష్ట్ర మంత్రి పొంగులేటినీ కలిసిన సంఘం నేతలు





**-ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే ప్రమాణస్వీకరానికి ఆహ్వానం**

**-నాయి బ్రాహ్మణులు వేలాదిగా తరలి రావాలి**

**-నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి పిలుపు**

ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):

ఏకగ్రీవంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, ఎంపీ రఘురాం రెడ్డి నీ హైదరాబాదు లో మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. ఫిబ్రవరి మొదటి వారంలో నగర కమిటీ ప్రమాణ స్వీకరానికి ముఖ్య అతిథు లుగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క తుమ్మల నాగేశ్వ రరావు ,ఎంపి రఘు రామ్ రెడ్డి లు హాజర వుతున్నారని తెలిపారు. ఖమ్మంలో నివాసం ఉంటున్న ప్రతి నాయి బ్రాహ్మణుడు,నగర కమిటీ ప్రమాణస్వీకారాన్ని ప్రతిష్టాత్మక తీసుకొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంత్రులను కలిసిన వారిలో నగర కమిటీ నాయకులు ఉన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి మంత్రి "తుమ్మల" లేఖ

-ఆర్. ఓ. ఎన్. హెచ్ ఏఐ కి కూడా లేఖ రాసిన మంత్రి

-ఖమ్మం జిల్లా రహదారులను విస్తరించాలని తుమ్మల వినతి

-పలు బ్రిడ్జిలను నూతన నిర్మాణాలు చేపట్టాలని కోరిన మంత్రి

-రహదారులతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయండి

-రహదారుల విస్తరణతో పర్యాటకం అభివృద్ధి చెందుతుంది

-పలు జాతీయ రహదారుల నిర్మాణం చేయాలని కోరిన మంత్రి తుమ్మల



ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్

కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల అన్నారు. ఈ లేఖలో ప్రధానరహదారుల అభివృద్ధి, బ్రిడ్జిల నిర్మాణం, బ్రిడ్జిల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైన్ నిర్మాణం, నూతన జాతీయ రహదారుల నిర్మాణం, పాత బైపాస్ మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. జాతీయ రహదారుల నిర్మాణంతో పక్క రాష్ట్రాలకు రవాణా వ్యవస్థ మెరుగు పడుతుందన్నారు. దేశంలోనే దక్షిణ అయోధ్యగా పేరుందిన భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయం, గిరిజన సంప్రదాయానికి నిలువుటద్దమైన (తెలంగాణ కుంభమేళ) కు దేశ నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో పర్యాట కులు, భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దీంతో పాటు మెరుగైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, రాకపోకలకు ఉంటుం దన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను ఇప్పుడు రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు.పర్యాటక అభివృద్ధికి రహదారుల నిర్మాణంతో దోహదపడుతుందన్నారు. రోడ్ల నిర్మాణంతోనే ప్రగతి బాటకు అడుగులు పడతాయన్నారు. అలాగే రీజనల్ ఆఫీసర్ నేషనల్ హైవేస్ హైదరాబాద్ కు లేఖ రాశారు.

**లేఖలో ప్రస్తావించిన ప్రధాన వివరాలు ఇలా....**

ఖమ్మం నాయుడుపేట జంక్షన్ నుండి మున్నేరు బ్రిడ్జి వరకు నాలుగు లైన్ల రహదారి, డివైడర్ మరియు సెంట్రల్ లైటింగ్ మంజూరి చేయాలని (3 బ్లాక్ స్పాట్స్ ఉన్నందున) కేంద్ర మంత్రిని కోరారు. ఖమ్మం అశ్వరావుపేట రోడ్డులో కొణిజర్ల, కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట నాలుగు పట్టణాలలో నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, సైడ్ కాలువలు, డివైడర్ మరియు సెంట్రల్ లైటింగ్ మంజూరి చేయాలన్నారు. వైరా వద్ద కట్టలేరు వాగుపై, సత్తుపల్లి వద్ద తమ్మిలేరు వాగుపై బ్రిడ్జిలను విస్తరించి నూతనంగా నిర్మించాలని లేఖలో పేర్కొన్నారు. నూతనంగా 365 ఎ జాతీయ రహదారి కోదాడ ఖమ్మం మధ్య నిర్మించడం జరిగిందని, గతంలో నిర్మించిన రోడ్డును అభివృద్ధి చేయకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే కోదాడ ఖమ్మం రోడ్డులో వెంకటగిరి నుంచి వెంకటాపురం వరకు రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయాలని కోరారు.

సారపాక నుంచి ఏటూరునాగారం వరకు నూతన జాతీయ రహదారిని మంజూరి ఇవ్వాలని కోరారు. జాతీయ రహదారితో అశ్వాపురం, మణుగూరు వద్ద పారిశ్రామిక అభివృద్ధి మరియు భద్రాచలం, మేడారం భక్తులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. జగ్గయ్యపేట నుండి కొత్తగూడెం వరకు వయా బోనకల్, వైరా, తల్లాడ నూతన జాతీయ రహదారి మంజూరి చేయాలని దీనివల్ల రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. సారపాక నుండి రేచర్ల (ఆంధ్రప్రదేశ్) వయా బూర్గంపాడు, వెంకటాపురం, ముల్కలపల్లి, దమ్మపేట, మందలపల్లి మరియు అల్లిపల్లి వరకు నూతన జాతీయ రహదారిగా ప్రకటించి, అభివృద్ధి చేయాలన్నారు.

# శ్రీవారి కల్యాణ మహోత్సవ ఆహ్వానం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. దేవస్థానమునందు రథసప్తమి పర్వదిన సందర్భంగా జరిగే స్వామివారి కల్యాణ మహోత్సవానికి ఆహ్వానం పలుకుతూ వేద పండితులు ఊటుకూరు భార్గవ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ బాదావత్ రాజేశ్వరరావు చేతుల మీదుగా ఆహ్వాన పత్రికలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మందడపు అశోక్ కుమార్ తాళ్లూరి శేఖర్రావు గుంత్ర ప్రసాదు, ఎస్సీ, గురునాధరావు, రామకృష్ణ, రవి దేగల నాగరాజు, ధరావత్ రాంబాబు, దారావత్ సతీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# లాభదాయక ఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేయాలి...

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆయిల్ పామ్ పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధిక సంఖ్యలో రైతులు సాగు చేయాలని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆలస్యం రామారావు పండిస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎలా ఉంది, ఆయిల్ పామ్ పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట వేసేందుకు ప్రభుత్వం మొక్కల సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయ కల్పనకు సబ్సిడీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర్ పంట పెట్టుబడులకు కొంత సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులు బాగు పడతారని, 4 సంవత్సరాల నుంచి ఆయిల్ పామ్ పంట వల్ల ఆదాయం రావడం ప్రారంభమవుతుందని, 7వ సంవత్సరం నుంచి పూర్తిస్థాయి పంట వస్తుందని, రైతులకు అద్భుతంగా ఆదాయం లభిస్తుందని, పరిసరాలలోని ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని చెరువుల వద్ద శిఖం భూములు ఆక్రమణలకు గురయ్యాయని రైతులు ఫిర్యాదు చేయగా, విచారణ చేసి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. చెరువుల కబ్జా, ఆక్రమణలపై విచారణ చేసి ఫిబ్రవరి 15 లోపు నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ లను ఆదేశించారు. పామ్ ఆయిల్ పంట కోత యంత్రాలు సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ద్వారా ఆయిల్ పామ్ పంట వెయ్యి ఎకరాలలో క్లస్టర్ ఉంటే రైతులకు లాభం అయ్యే విధంగా లేబర్ సరఫరా చర్యలు చేపడతామని అన్నారు. గ్రామంలో అర ఎకరం వరకు లీజ్ కు ఇస్తామని నెల రోజుల వ్యవధిలో క్లస్టర్ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి అత్యాధునిక వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు సరఫరా చేసే ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాదా బైనామా దరఖాస్తులకు ప్రభుత్వం నుంచి వచ్చే పరిష్కారం మేరకు జిల్లాలో చర్యలు చేపడతామని అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఉద్యానవన శాఖ అధికారి జి నగేష్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ విల్సన్, గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్ మేనేజర్ ఏ. రామకృష్ణ, టి.ఎస్.ఎం.ఐ.పీ నాగమణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ అధికారి కే రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు

## -మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ జనవరి**

ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారి కే రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు కొత్త బస్టాండ్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతకాలు స్వీకరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త ఎస్ డి సమీన్ బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాల వలన వారి చదువు ఆగిపోవడం, లేదా అర్ధవంతమైన పనిలేకపోవడం వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది, బాల్య వివాహం లింగ వివక్ష, జబ్బులు, బీదరికమనే క్లిష్టమైన విష వలయం గా నిర్లక్ష్యానికి లోనౌతారని, లేత వయస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు , శిశు మరణాలు అధిక శాతంలో ఉన్నాయని వాటిని తగ్గించుకోవడం లక్ష్యంగా పెట్టుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమం లో జెండర్ స్పెషలిస్ట్ పి. ప్రమీల, ఎస్ ఎఫ్








ఎల్ కే. సతీష్, టి.నాగేంద్ర, డియం ఆర్ టి సి దినేష్ కుమార్. వి ఆర్ కె చారీ, బస్టాండ్ స్టేషన్ మాస్టర్అనిత కండక్టర్, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావును కలిసిన పాలకుర్తి

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ యరగర్ల హనుమంతరావును మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యెంకి రమేష్ ,కొండపల్లి తిరుమలరావు,వడ్డెబోయిన శ్రీను ,మొగిలి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# 50 డివిజన్ సమస్యలపై పరిష్కారానికై మేయర్‌కు విన్నపం

## -సానుకూలంగా స్పందించిన మేయర్

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధి 50 డివిజన్ లో పలు ప్రాంతంలో పేరు కుపోయిన నీటి,డ్రైనేజ్ , విద్యుత్ సమస్యలపై నగర మేయర్ పూనుకోల్లు నీరజా కు డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ నేతృత్వంలో ఆ ప్రాంత ప్రజలు వినతిపత్రం అందజేశారు. వేసవికాలం సమీపిస్తున్న సమయంలో నీటి ఎద్దడి నీ పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గత కొంత కాలంగా ప్రాంతంలో పేరుకుపోయిన డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన నగర మేయర్ సంబంధిత అధికారులతో మాట్లాడి,తక్షణమే నీటి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. వేసవి లో ప్రజలు ఎటువంటి నీటి సమస్య తో బాధపడకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ ప్రాంత కాంగ్రెస్ నాయకులు బత్తుల తిరుమలరావు,గంట భీమయ్య, హుస్సేన్, మంగీలాల్ తదితరులు ఉన్నారు.

## మౌంట్ పోర్ట్ హైస్కూల్లో డైమండ్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా

# రక్తదాన శిబిరాని ప్రారంభించిన జిల్లా వైద్యాధికారిణి








**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం నగరం మాంట్ ఫోర్ట్ హైస్కూల్ లో డైమండ్ జూబ్లీ ఉత్సవాలను 31 జనవరి 2025 న జరుగ తున్న సందర్భంగా మంగళవారం నాడు రక్తదాన శిబిరాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.కళావతి బాయి ప్రారంభించారు వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ స్కూలుకి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని సమాజ సేవకు కృషి చేస్తున్న అందరిని అభినందించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఆర్ జె సి కృష్ణ ప్రధాన కార్యదర్శి వంజాకు లక్ష్మీనారాయణ రావు కోశాధికారి పి రమేష్ బాబు రిటైర్డ్ డిఎంఓ అయ్యేదేవర రాంబాబు పసుమర్తి ప్రవీణ్ భవాని ప్రసాద్ బాల శౌరి ప్రిన్సిపల్ బ్రదర్ జాన్ పాల్ అలెగ్జాండర్ టీచర్స్ రాధిక, ఖలీల్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని మెట్రో హాస్పిటల్ మరియు విదుర బ్లడ్ బ్యాంక్ వారు సహకారం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

## కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న పంచాయతీ సిబ్బంది



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణాన్ని ఆనుకొని ఉన్న బాలాజీ నగర్ గ్రామపంచాయతీ సిబ్బంది కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. లైట్లు వెలగడం లేదని, సమయపాలనను పాటించకుండా పంపులను విప్పుతున్నారని, పారిశుద్ధ్యం సకాలంలో నిర్వహించడం లేదని ఎవరైనా పై అధికారులకు తెలియజేస్తే మరుసటి రోజు నుండి కక్ష సాధింపుగా ఫిర్యాదు చేసిన వాళ్ళ ఇళ్ళ ఆవరణలో పారిశుద్ధ్య పనులు నిర్వహించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు ఉదాహరణగా మంగళవారం గ్రామపంచాయతీలోని ఒక కాంగ్రెస్ నాయకుని ఇంటి ముందు చెత్తాచెదారాన్ని క్లీన్ చేయకుండా వెళ్లినట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఆ నాయకుడు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలి

### బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రజయుద్ధ నౌక గద్దర్ పై వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వెంటనే వెనక్కి తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ మంగళవారం ఒక ప్రకటనలో చేశారు. బీజేపీ భావజాలం ఉన్న వ్యక్తులకే కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందన్నట్లుగా బండి సంజయ్ వ్యాఖ్యలు వున్నాయని ఇది రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని అవమానించడమే అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ భావజాలం ఉన్న వారికే పద్మ అవార్డులు ఇవ్వాలని రాజ్యాంగంలో వుందా అని నిలదీశారు. రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా ఇవ్వాల్సిన అవార్డులు సంజయ్ వ్యాఖ్యల వల్ల మోదీ ప్రభుత్వాన్ని దిగ్గజార్చినట్లుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర కోసం ప్రతీఒక్కరినీ కదిలించిన వ్యక్తి గద్దర్ అని,తెలంగాణ ఉద్యమంలో బండి పాత్ర ఎంటో చెప్పాలని డిమాండ్ చేశారు.కేంద్ర మంత్రి స్థాయిని మరిచి గద్దర్ పై వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుండి రాష్ట్రప్రతి తొలగించాలని డిమాండ్ చేశారు.

## ఈనెల 31న రాష్ట్ర రెండవ మహా సభను జయప్రదం చేయండి

### షేక్ యాకూబ్ షావలి



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 31న ఇల్లందు ఎల్లన్న భవన్లో నిర్వహించే కాంట్రాక్టు కార్మికుల మహాసభను జయప్రదం చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యాకూబ్ షావలి, బ్రాంచి ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు కాంట్రాక్టు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక జెకె ఫైవ్ ఓసి లో కాంట్రాక్టు కార్మికుల మాస్టర్ అడ్డా వద్ద జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ప్రతి నెల జీతం నుండి, కట్ చేసిన డబ్బులు వారి సీఎం పిఎఫ్ ఖాతాలో, ఎందుకు జమ చేయడం లేదని ప్రశ్నించారు.కాంట్రాక్ట్ కార్మికులకు హక్కులు లేకుండా, సెలవులు లేకుండా జీతాలు పెంచకుండా కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారని ఈ శ్రమ దోపిడిని అరికట్టాలని, కోల్ బెల్టు లో ఉన్న ఎమ్మెల్యేలకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన, సింగరేణి అధికారులతో మాట్లాడకపోవడం బాధాకరమన్నారు.కండ్ల ముందే కార్మికుల చెమటతో, కట్టించిన క్వార్టర్సులను ఒక్కొక్కటిగా కూలుస్తున్నారు తప్ప అవి కార్మికులకు ఇచ్చేందుకు సింగరేణి యాజమాన్యాలు సిద్ధంగా లేవన్నారు. ఎమ్మెల్యేలు నోరు మెదపకపోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచేందుకు ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జరిగే ఈ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కులు సాధించేందుకు పోరాటా రూపాలు చర్చించేందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఇల్లందు సింగరేణి కన్వీనియన్స్ వెహికల్ యూనియన్ సెక్రటరీ రెడ్డి బోయిన గోపిసంతు, యుగంధర్, జాన్ రాజ్,మంద పద్మ, శ్యామల సునీత సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో రజక సంఘం ఆధ్వర్యంలో ధర్నా





### పాల్వంచ రెవెన్యూలో జరిగిన ఘటనపై ఖండన

### దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని డిమాండ్

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** పాల్వంచ మండలంలో చాకలి చిటికెన ముసలయ్యపై, అడ్డు వెళ్లిన కందుకూరి రాము, కృష్ణ తేజలపై జరిగిన అమానుష దాడిని ఖండిస్తూ అశ్వారావుపేట రజక సంఘం మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు బుక్కురి బుజ్జిబాబు మాట్లాడుతూ పాల్వంచ రెవిన్యూ పరిధిలోని శ్రీనివాస కాలనీ గ్రామం పక్కన గల 817/1/2 సర్వే నెంబర్‌లో పట్టా కలిగి ఉన్నటువంటి చిటికెన ముసలయ్య భూమిలో పంటకు నీరు పెట్టేందుకు వెళ్లిన భూమి యజమాని చిటికెన ముసలయ్యపై సముద్రాలసైదులు ,రామకృష్ణ ,కోటిపల్లి సాయిబాబా తన కుమారులు మహేష్ ,రమేష్‌లు వారితో పాటు సుమారు 40 మందిని కిరాయి మనుషులను తీసుకుని వెళ్లి ముసలయ్యని కర్రలతో విచక్షణారహితంగా కొట్టి ,దాడి చేసి గాయపరిచినారు. ముసలయ్యపై దాడి చేసిన దుర్మార్గులు సాయంత్రం వరకు అదే పొలంలో హల్చల్ చేస్తూ మోటార్లను పీకి వేసి. అదే పొలంలో మద్యం సేవిస్తూ, జల్సాలు చేస్తున్నా పోలీసు వారు కనీసం కన్నెత్తి కూడా చూడకుండా ముసలయ్య ఇచ్చిన ఫిర్యాదును ఎఫ్ఐఆర్ కూడా వెంటనే చేయకుండా నిర్లక్ష్యం వహించడం చూస్తే. ఇది ముందుగానే పోలీసులతో సముద్రాల సైదులు, రామకృష్ణలు మాట్లాడుకొని జరిగిన ఘటనగా కనిపిస్తున్నదని ఇలాంటి ఘటనను అధికారులు ప్రోత్సహిస్తే ప్రజలు అభద్రతాభావానికి గురై, శాంతిభద్రతల సమస్యగా మారుతుందని ఇంత నిర్లక్ష్యం వహించడం పోలీసు వారికి తగదని.ముసలయ్య గారిపై దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని, దోషులపై చర్య తీసుకోవడంలో పోలీసుల నిర్లక్ష్యం విడనాడాలని,వెంటనే వారిని అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకోవాలని. ముసలయ్య కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని, ముసలయ్య భూమిని ముసలయ్యకి అప్పగించి, పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం మండల కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, సెక్రటరీ శ్రీను,పలాంటి సాయి నారాయణ, అప్పన్న, కృష్ణ, పోల్రాజు, రాజు,వరలక్ష్మి, దుర్గమ్మ, నరసమ్మ, లక్ష్మి, చిన్న, రాయల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా లేకున్నా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం– వార రవి



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** కౌన్సిలర్ గా ఐదు సంవత్సరాల పాటు సేవ చేసిన నేను పదవి ఉన్నా లేకున్నా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని ఒకటో వార్డు కౌన్సిలర్ వార రవి అన్నారు. పట్టణ పరిధిలోని కొత్త బస్టాండ్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సైదులు అధ్యక్షతన ఒకటో వార్డు కౌన్సిలర్ వార రవిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న తనకు కౌన్సిలర్ గా పోటీ చేసే అవకాశం రావడం సత్యనారాయణపురం గ్రామ ప్రజలు తనపై నమ్మకం ఉంచి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించడం తన అదృష్టమని ఇందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిశీలించడం తనకు ఎంతో ఆత్మ సంతృప్తి కలిగిందని తెలిపారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు తన వార్డు సమస్యలపట్ల ఎంతో సహకరించారని అందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని పేర్కొన్నారు. తనను ఆదరించి అభివృద్ధిస్తున్న ఆటో వర్కులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానని విషయం మర్చిపోవద్దని ఆటో వర్కర్స్ యూనియన్ ను ఆయన కోరారు. ఈ సందర్భంగా మూడో వార్డు కౌన్సిలర్ కో క్కు నాగేశ్వరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కామశెట్టి సైదులు, వైస్ ప్రెసిడెంట్ గుడివాడ చిన్నయ్య, జిల్లా సెక్రెటరీ మద్ది మల్లేష్,యూత్ ప్రెసిడెంట్, బద్ది పోశాలు, కిషన్ బొల్లం కిషోర్,డేవిడ్,బాహుబలి రాజు, సారయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ గా నవభారత్ పాఠశాల వార్షికోత్సవం









**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పట్టణ పరిధిలోని నవభారత్ పాఠశాల 45 వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక నవనగర్ లోని నవకళా భారతిలో సోమవారం సాయంత్రము అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ నవ కళోత్సవ్ కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్, వి.కామాక్షి ప్రసాద్ డైరెక్టర్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ జె.ఎన్.టి.యు. హైదరాబాద్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తదుపరి పాఠశాల కరెస్పాండంట్ ఎం. జి. ఎం.ప్రసాద్ గారు ప్రారంభ ఉపన్యాసం చేశారు.ప్రిన్సిపల్ యం.వి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం ముఖ్య అతిథి మాట్లాడుతూ భద్రాచలం రాముడు పుణ్య క్షేత్రం కి సమీపంలో ఉన్న ఈ పాఠశాల ఈ జిల్లా కే పరిమితం కాకుండా ఈ పాఠశాల విద్యార్థుల ప్రతిభ పాటవలు జాతీయ స్థాయి కి పరిచయం చేశారని, ముఖ్యం గా విద్యార్థి పాఠశాల వయసులో విద్య తో పాటు నైతిక విలువలు, స్వీయ క్రమశిక్షణ ముఖ్యం అని 1800 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాల విద్యార్థుల ను ప్రపంచానికి ధీటుగా తయారు చేస్తున్న నవ భరత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ని ప్రశంసించారు.విద్యార్థి దశలోనే ఆలోచనలను, ప్రణాళికలను సంసిద్ధం చేసుకోవాలని, వారికి తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో అవసరం అని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నవభారత్ పాఠశాల నుండి అత్యధికంగా అన్ని రంగాలలో జాతీయ స్థాయికి ఎదిగారని, వీరికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రుల సహకారం గర్వింపదగినదని కొనియాడారు. తదుపరి చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా భూమాత ధరవాహిక ,దేశభక్తి నృత్యం, సీనియర్ బాలిక లు ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. బోర్డు పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో నవ భారత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. జ్యోతి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.శ్రీదేవి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# పెన్షన్ ఫండ్ బలోపేతానికి కృషి







## కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలను ఒప్పించాం

### బిఎంఎస్ నాయకులు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)-** ఈ ఏడాది సింగరేణి రిటైర్డ్ పెన్షనర్ ఆత్మీయ సమావేశం స్థానిక బిఎంఎస్ కార్యాలయంలో టీవి సూరి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మండా రమాకాంత్, ఏబికేఎంఎస్ కార్యదర్శి, సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ ట్రస్ట్ బోర్డు, వేజ్ బోర్డు పి మాధవ నాయక్, లట్టి జగన్మోహన్ బిఎంఎస్ మాజీ వేజ్ బోర్డు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమాకాంత్ మాట్లాడుతూ సింగరేణిలో రిటైర్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన చర్చించారు. సీఎం పిఎఫ్ బోర్డులో జరిగిన కుంభకోణాలు, అవకతవకలు, కార్మికుల పెన్షన్ కొనసాగింపు ఏర్పడుతున్న ముప్పును తెలియజేశారు. దీర్ఘకాలికంగా కొనసాగుతున్న సీఎం పిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం మూలాన ఈ దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి సీఎం పిఎఫ్ బోర్డు సభ్యులైన తర్వాత అనేక అవకతవకలను ఎండగట్టి హైకోర్టులో కేసు వేసి పోరాటం చేస్తున్నది బిఎంఎస్ మాత్రమేనని తెలిపారు. కావున రిటైర్డ్ కార్మికులు సంఘటితంగా ఈ సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మాధవ నాయక్, మాట్లాడుతూ బిఎంఎస్ కృషివలన సిపిఆర్ఎంఎస్ ఎన్ఈలో సభ్యులు కాని వాళ్ళు సభ్యులుగా నమోదు చేసుకోవడానికి చివరి అవకాశంగా మార్చ్ 31లోగా రూ 60వేలు చెల్లించి సభ్యులుగా నమోదు చేసుకోవాలని కోరారు. బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి కనీస పెన్షన్ రూ 1వెయ్యి అందే విధంగా కృషి చేశారని తెలిపారు. అదేవిధంగా పెన్షన్ ఫండ్ ని బలోపేతం చేయడానికి కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాన్ని ఒప్పించి పెన్షన్ ఫండ్ బలోపేతానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తగూడెం ఏరియా కమిటీని ఎన్నుకున్నారు. ఏరియా ఉపాధ్యక్షులుగా సంగం చెందర్, ఏరియా కార్యదర్శిగా వి వెంకటేశ్వర రావు, ఏరియా ఆర్గనైజషన్ సెక్రటరీ లుగా కె రాజమౌళి, కుమార స్వామి, మాధవ రెడ్డి (ఎల్లందు ఏరియా ఇంచార్జి), టీ. పి. వి శివరావు (మణుగూరు ఏరియా ఇంచార్జి), అల్లి ప్రకాష్, ఏరియా జాయింట్ సెక్రటరీలుగా బి బీమా, పి ఉమామహేశ్వర రావు, ఎన్ లింగయ్య, సీతారాములు, వి.ఎన్ మూర్తి, ట్రెజరర్‌గా రామ్మూర్తి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో సింగరేణి మాజీ ఉద్యోగులు టీ నరేంద్ర బాబు, ప్రకాష్, మనోహర్, చంద్రారెడ్డి, గురుమూర్తి, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య ఆర్గనైజషన్ సెక్రెటరీ టీ. ఎస్ పవన్ కుమార్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాకా రవి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## అర్హత కలిగిన వారందరికీ పథకాలు ఇప్పించడమే తమ లక్ష్యం



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -** రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి నాలుగు పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల అమలు చేయడం పట్ల మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా ఒకేసారి నాలుగు పథకాలు అమలు చేయడం పట్ల రాష్ట్ర ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయటమే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రథమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, దిశ కమిటీ సభ్యులు సురేష్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, ఎస్డి రసూల్, సారెపల్లి శేఖర్, గాదె శివప్రసాద్, అంతటి రామకృష్ణ, రెడ్డి పోగు సురేష్, కడియాల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. ఎమ్మెల్యే



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్రవ్యాప్తంగా రైతుల సంక్షేమమేకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరంకనకయ్య మంగళవారం టేకులపల్లి పార్టీ కార్యాలయం ఆవరణలో అన్నారు. అనంతరం మాట్లాడారు. టేకులపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా, ఎకరాకు రూ 12వేలు చొప్పున, రైతుల అకౌంట్లలో మొదటి విడతగా రూ 6వేలు జమచేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, రైతులకు స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్, మండల నాయకులు ఇస్లావత్ రెడ్యా నాయక్, ఈది గణేష్, చందర్ సింగ్, పోశాలు, సర్దార్, బానోత్ రవి, భద్రు, ఈశ్వర్, మూడ్ గణేష్, మంగీలాల్, లక్ష్మయ్య, మచ్చా సుధాకర్, బండ్ల రజినీ, సరిత, చంద్రకళ, రజియా, సురేందర్, శివాజీ, హనుమంతు, మురళీ, రవీందర్ సింగ్, బొడ్డ అశోక్, నరసింహారావు, అనిల్, రైతు సోదరులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖాజా మొయినుద్దీన్ ను సన్మానించిన ఎఫ్ డీ సి చైర్మన్ పోదెం వీరయ్య ఖురేషి






**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) -** త్వరలో జరగనున్న ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ తరఫున కో అబ్జర్వర్ గా నియమితులైన ఇల్లందుకు చెందిన ఎండి ఖాజా గౌస్ మొయినుద్దీన్ ను భద్రాచలంలో ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య, అదేవిధంగా కొత్తగూడెం పట్టణంలో ముస్లిం మత పెద్దలు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఖురేషి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ ఖాజా మొయినుద్దీన్ తన చిన్నతనం నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనేక పదవులను అలంకరించారని, గతంలో కూడా ఎన్నికల కోఆర్డినేటర్ గా వెళ్లి అభ్యర్థి గెలుపుకు కృషి చేశారని అన్నారు. అదేవిధంగా కొత్తగూడెంలో సన్మానించిన మత పెద్దలు గౌస్ మొయినుద్దీన్ ను ఖురాన్ చదువుతూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఖురేషి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ ఇప్పటివరకు గౌస్ మొయినుద్దీన్ పార్టీలు మారలేదని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను కాపాడుకుంటూ తన కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం సన్మాన గ్రహీత మహమ్మద్ ఖాజా గౌస్ మోహినుద్దీన్ మాట్లాడుతూ తన కష్టాన్ని గుర్తించి సన్మానం చేసిన రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్యకు, కొత్తగూడెం ముస్లిం మత పెద్దలకు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఖురేషి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మిస్ చార్జీలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలి..

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలు క్షేత్రస్థాయిలో అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పిడిఎస్‌యు జిల్లా నాయకులు బి భరత్ నాయక్ ప్రభుత్వాన్ని టేకులపల్లిలో మంగళవారం డిమాండ్ చేశారు. విద్యాభివృద్ధికి ఆమడదూరంలోఉన్న మండలాల్లో, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులు ఐటీడీఏ ద్వారా అధిక నిధులుకేటాయించి ,విద్యాభివృద్ధికిపాటుపడాలన్నారు. రాష్ట్రంలో రోజు,రోజుకు ఫుడ్ పాయిజన్ ఘటనలు పెరిగిపోయాయని, ఆ ఫుడ్ పాయిజన్ ఘటనలు మళ్లీ, మళ్లీ పునరావృత్తం జరగకుండా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పెంచిన, మెస్ చార్జీలను క్షేత్రస్థాయిలో అమలు చేసి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేక, విద్యావ్యవస్థ గాడితప్పుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి 30% నిధులు కేటాయించి, నూతన విద్యా విధానం రాష్ట్రంలో అమలు చేయకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు అరుణ్, లోకేష్, నవీన్, చందు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఆర్యవైశ్య ప్రముఖులు



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యాలయం భవన నిర్మాణానికి స్థలం దానం చేసేందుకు ముందుకు వచ్చి రామవరంలో తన 400 గజాల భూమిని జిల్లా భవన నిర్మాణం కొరకు ఇవ్వడానికి జూలూరుపాడు మండలం వాస్తవ్యులు పాపకొల్లు గ్రామానికి చెందిన కొదుమూరి కోటేశ్వరరావు ముందుకు వచ్చారు. అందులో భాగంగా మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దార రమేష్, పలువురు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు , జిల్లాలోని మరి కొంతమంది పెద్దలు ఈరోజు స్థలాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా దార రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ ప్రోత్సాహంతో సేవాగుణం కలిగిన కొదుమూరి కోటేశ్వరరావు ఇంత మంచి నిర్ణయానికి కట్టుబడి ఉన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థలాన్ని పరిశీలించిన వారిలో పెండ్యాల విజయభాస్కర్ , కోదుమూరి కోటేశ్వరరావు , కొదుమూరి శ్రీనివాసరావు గారు, పొద్దుటూరి నాగేశ్వరరావు గారు, పల్లెర్ల చంద్రశేఖర్ , తల్లాడ సాయికుమార్, మైలవరపు బసవయ్య ,కూర శ్రీధర్ , కొయ్యడ నగేష్,దారా నగేష్ ,కోదుమూరి సురేష్,వారణాసి సురేష్, తమ్మిశెట్టి రమేష్ ,గుణిపాటి సుధాకర్ ,ఉదత వెంకటేశ్వరరావు, చిత్తలూరి రమేష్, కడవెండి విశ్వనాథ్ గుప్తా,దాచేపల్లి పిచ్చయ్య,వందనపు వీరభద్రం , తమ్మిశెట్టి మహేష్ ,కొదుమూరి భాను ప్రకాష్ , గరిణే వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం 29, జనవరి 2025

# కార్మిక వర్గం సమస్యలు పరిష్కరిస్తా

**కార్మికుల సమస్యలను సావధానంగా వినడం జరిగింది**

**ఆర్ సి హెచ్ పి, హెచ్ ఓడి దృష్టికి తీసుకు వెళ్తా**

**ఐఎన్‌టియుసి ఏరియా ఉపాధ్యక్షులు రజాక్**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)–** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్ సి హెచ్ పి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని ఐఎన్ టియుసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు యండి రజాక్ పేర్కొన్నారు. మంగళవారం ఆర్‌సి హెచ్ పి సెక్రెటరీ ఆధ్వర్యంలో కార్మికులు తమ సమస్యలను ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ కు వివరించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యక్షులు రజాక్ సావధానంగా విని సదరు సమస్యలు పరిష్కరించేందుకు తనవంతుగా ప్రయత్నం చేస్తానన్నారు. దీనిపై స్పందించిన ఐ ఎన్‌టియుసి నేత రజాక్ ఆర్‌సిహెచ్‌పి అధికారి కరీముల్లాతో చర్చించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోనేరు పూర్ణచందర్రావు ని సన్మానించిన ఎస్.కె నగర్, విద్యానగర్ కాలనీ ప్రముఖులులి



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల జరిగిన కొత్త క్లబ్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా క్లబ్ సెక్రెటరీ ఎన్నికైన మాజీ మంత్రి స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు తనయుడు లయన్ కోనేరు పూర్ణచందర్రావు ని ఎస్ కె నగర్,విద్యానగర్ కాలనీ ప్రముఖుల సమక్షంలో కందిమల్ల ప్రసాద్ ఇంటి వద్ద ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కందిమల్ల తిరుపతిరావు ,విద్యానగర్ కాలనీ సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ కొల్లి నాగేశ్వరరావు,ఎన్.కె నగర్ సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ సిహెచ్ కృష్ణయ్య ,వాసి రెడ్డి శేషగిరిరావు ,దస్తగిరి ,కోనేరు నాగేశ్వరరావు ,బొంతు కృష్ణమూర్తి ,బాల ప్రసాద్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రవి రాంబాబు,22వ వార్డ్ కౌన్సిలర్ ఎస్కే మసూద్,సైమన్,అన్వర్,శకరు,కాలనీ ప్రజలు,కోనేరు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్ )–** మండల లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ను మంగళవారం భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల విద్యార్థులకు సక్రమంగా బోధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కుమార్, ఏం ఈ ఓ మంజుల, ఆర్ ఐ పోలేబోయిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

**చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి**

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతోపాటు ప్రజాస్వామ్య పరిరక్షణ గ్యారెంటీగా ఏడో గ్యారెంటీని ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యారెంటీ ల అమలులో విఫలం అయిందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్ష, ఐఎఫ్టియు నాయకులు డి ప్రసాద్ అన్నారు.ఫిబ్రవరి 20వ తారీఖున చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని కోరారు. 9వ మైలు తండాలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల అమలు చేయడంలోవిఫలం అయిందని అంతేకాకుండా ప్రజాస్వామ్యం ఏడవ గ్యారెంటీగా ఇచ్చి నేడు నిర్బంధాన్ని తెలంగాణలో పెంచుతుందని అన్నారు . నాటి కెసిఆర్ పాలనను నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, మహిళలకు రూ 2500 లు జమ, వికలాంగులకు,



వితంతువులకు రూ 4000 ల పింఛను ఇంకా తదితర గ్యారెంటీ లను అమలులో అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వంపై ప్రజలు ఉద్యమించాలని కోరారు.ప్రభుత్వం వెంటనే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్య, బద్రు, తారాచందు, హతిరాం, భాష తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బృందానికి సన్మానం





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలో రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బృందానికి పదవి విరమణ సందర్భంగా సన్మానం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి, రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం హాజరైయ్యారు. టీబీజీకేస్ ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, ఎంపీపీ బాదవత్ శాంతి, ఎంపీటీసీ కూసాన వీరభద్రం, వార్డు కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు , బండారి రుక్మంగాధర్ రావు, అంబుల వేణుగోపాల్ , దూడల బుచ్చయ్య, కేశం శెట్టి సుజాత లను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా జాతీయ కార్మిక రత్న అవార్డు గ్రహీత రాసూరి శంకర్, సెంట్రల్ వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ ఎన్నికైన శైలేష్ కిరణ్ సన్మానించారు. అనంతరం వివిధ యూనియన్ల లో పనిచేసిన వారు టీబిజికేస్ మీద నమ్మకంతో గతంలో టీబీజీకేస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఉండి కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిందని 20 మంది టీబీజీకేఎస్ యూనియన్ లో జాయిన్ అవ్వడం జరిగింది. జాయిన్ అయినవారు శనిగరపు( బోరింగ్ ) శంకర్, అనుదీప్, నాగరాజు, విజయ్, అన్వర్, అరుణ్, సత్యనారాయణ, రాము, రవి, వెంకట్రావు, రామారావు మరి కొంతమంది ని టీబీజీకేఎస్ బిఆర్ఎస్ కందువాగప్పి మిర్యాల రాజి రెడ్డి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ వసికార్ల కిరణ్, కాగితపు విజయ్ కుమార్,బూర్గుల రవికుమార్, మీసాల మురళి, కంచర్ల శ్రీనివాస్,ప్రసాద్, ఆవునూరి సంజీవరావు, లిక్కి చంద్రశేఖర్,అశోక్, సూర్యనారాయణ,సూరజ్, తిరుపతి, అమరేందర్, విజయ భాస్కర్, రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్యాం బాబు, సూరిబాబు మొయినుద్దీన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వార్డు ప్రజల ఆదరణ వారి సహకారం మరువలేనిది





**రెండుసార్లు నన్ను నా భర్తను గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటాము**

**ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేసాము**

**తాజా మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ వెంకటేశ్వర్లు**

**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్ )–** ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేసామని తాజా మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.కౌన్సిలర్‌గా పదవి కాలం ముగియగానే మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వీడుకోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. వార్డులో ఊహించని నడవడానికి వీలులేని కొన్ని ప్రధాన గల్లీలో రోడ్లు వేయించి వార్డు ప్రజలకు అందించడం జరిగిందని అలాగే అన్ని ప్రధాన రోడ్లు, గల్లీ రోడ్లు, సైడ్ కాలువలు, కల్వర్టులు, నిర్మాణం పూర్తి చేయటం జరిగిందన్నారు.రెండుసార్లు జరిగిన పట్టన ప్రగతిలో వార్డులో ని సబ్ జైల్ శిథిలావస్థ భవనాన్ని అప్పటి ఎమ్మెల్యే వనమా,కలెక్టర్ సహకారంతో సబ్ జైల్ ప్రాంగణాన్ని తొలగించి ఆ ప్రాంతంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కోటి వృక్షాక్షణ మొక్కలు నాటించి ఆ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. వార్డు ప్రజలకు చిన్న చిన్న ఫంక్షన్లకు, డ్వాక్రా మహిళ సంఘాల సమావేశాలకు ఉపయోగ కోసం 50 లక్షల నిధులు సాధించి సబ్ జైల్ ఏరియాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం చేపించటం జరిగిందన్నారు.కిన్నెరసాని మంచినీళ్లను ప్రతిరోజు టైం ప్రకారంగా అందించాలని పోరాడుతూనే.. వార్డులో ఇందిరమ్మ కాలనీ లో పవర్ బోర్ వేయించి వాడకంలోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. కరెంటు సమస్యల పరిష్కారానికి కరెంటు పోల్స్, తీగలు, లైట్లు వేయించడం నాలుగు ట్రాన్స్ ఫార్మర్స్‌ఏర్పాటు చేసి లో వోల్టేజి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.30 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి స్థలాలు 20 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు ప్రస్తుత ప్రజాపాలనలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు ఇప్పించుట కోసం కృషి చేశామన్నారు.అలాగే తన భర్త టైం నుండి నేటి వరకు సుమారు 120 లబ్ధిదారులకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయించడం జరిగిందిని, కరోనా కష్టకాలంలో నిత్యవసరాలు, మందులు పంచడంతోపాటు బ్లీచింగ్, స్ప్రే ,చేపిస్తూ ప్రజలకు అండగా ధైర్యంగా నిలబడటం జరిగిందని తెలిపారు.భవిష్యత్తులో పదవి ఉన్న లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనుల సాధన కోసం, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా ,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ల సహకారంతో శక్తి వంచన లేకుండా ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు.

## సింగరేణి సూపర్ బజార్లను అభివృద్ధి పరచి కార్మికులకు మెరుగైన సేవలు అందించాలి-ఏఐటీ యూసి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కార్మికుల గృహ అవసరాలను తీర్చడానికి నాటి సి అండ్ ఏండి బి.ఎన్. రామన్ మొదట కొత్తగూడెం లో సూపర్ బజార్ ను స్థాపించి అన్నీ రకాల వస్తువులను ఒకే చోట లభించేలా చూశారని, ఈ సూపర్ బజార్ల నిర్వహణకు ఒక ఏం.డి. ని కూడా నియమించారని, ఇట్టి సూపర్ బజార్లు ఇప్పుడు కార్మికుల అవసరాలకు తగ్గట్టుగా సేవలు అందించలేక పోతున్నాయని, వాటిని అభివృద్ధి పరచి సరైన పాలనాధికారులను నియమించి కార్మికుల, వారి కుటుంబాల అవసరాలను తీర్చాలని నేడు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐట్యియూసి) నాయకులు వంగ వెంకట్, ఎస్.వి.రమణమూర్తి సింగరేణి సి అండ్ ఏం.డి ఎన్. బలరామ్ ని వారి చాంబర్‌లో కలసి సూపర్ బజార్ల అభివృద్ధికి సహకరించాలని కోరారు. సూపర్ బజార్లకు ఎన్నికలు జరపాలని, పాలకమండలి లేక అభివృద్ధి పనులు కుంటుపడి నిర్వహణ లోపంతో నడుస్తున్నాయని, సూపర్ బజార్ కార్మికులకు పే రివిజన్, ఏరియర్స్ చెల్లించాలని, అర్హత కలిగిన సిబ్బందిని నియమించాలని, సూపర్ బజార్లను కంప్యూటరైజెషన్ చేయాలని వారు కోరారు. డిజిటల్ పేమెంట్ సిస్టమ్ ను అమలు చేయాలని, అవినీతిని నిర్మూలించాలని, రామవరం లో పాడుబడిన సూపర్ బజార్ స్థానంలో సూపర్ బజార్ కాంప్లెక్స్ నిర్మించాలని, అన్నీ రకాల గృహోపకరణాలు, సరుకులు అందుబాటులో ఉంచడానికి బడ్జెట్ సపోర్ట్ ఇవ్వాలని, ఎల్పి గ్యాస్ కొరత లేకుండా సక్రమంగా కస్టమర్లకు సరఫరా అయ్యేలా చేయాలని సి అండ్ ఏండి ని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన సి అండ్ ఏం డి సూపర్ బజార్ల అభివృద్ధికి చర్యలు గైకొని కార్మికులకు మెరుగైన సేవలు అందేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వంగ వెంకట్ తెలిపారు.

## ఏఎస్ఐ ఎట్టి చిన్న సరవయ్యను సన్మానించిన ఇల్లందు డీఎస్పి




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు మండలం శుభాష్ నగర్ పంచాయితీ నివాసి అయిన ఎట్టి చిన్న సరవయ్య గత 35 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తు ఈనెల పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో డి.ఎస్.పి చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్వయ్య చేసిన సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమములో ఇల్లందు పోలీస్ స్టేషన్ సహచర ఉద్యోగులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ సువర్ణపాక సత్యనారాయణ, ఇల్లందు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ,మాదిగ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి, సీపీఐ పార్టీ మండల నాయకులు వడ్ల శ్రీను, అప్పల మురళీ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు సర్వే చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి!

### అధికారులను ప్రశ్నిస్తే కొందరు భుజాలు తడుముకుంటున్నారు

### కాంగ్రెస్ పార్టీని మేము ఎక్కడ విమర్శించ లేదు

### జరిగిన అన్యాయం పై ప్రశ్నించాం

### సిపిఐ మండల సహాయ కార్యదర్శి వజ్జా పగడయ్య



**ఆళ్ళపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** గ్రామ సభలో జరిగిన తప్పుల గురించి అధికారులను ప్రశ్నిస్తే కొందరు భుజాలు తడుముకుంటున్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి వజ్జా పగడయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యాపార వర్గాలకు, ఇల్లుఉన్నవారికి అర్హుల జాబితాలో ఉండడం నిరుపేదలు, గుడిసెలు వున్నవారేమో అనర్హుల జాబితాలో చేర్చడాన్ని ఖండిస్తూ అధికారులను ప్రశ్నించడం తప్పా అని అన్నారు.ఇల్లు జాగాలు ఉన్న వారిని అధికారులు ఎందుకు లేనట్టు చూపారని అధికారులను నిలదీశానే తప్ప కాంగ్రెస్ పార్టీని విమర్శించలేదని అన్నారు. ఎవరు పార్టీ మనుగడ కోసం పాకులాడుతున్నారో ప్రజలకు అర్థమవుతూనే ఉందని అన్నారు.ఆళ్లపల్లి మండలం పంచాయతీలో ఈనెల 23 వ తేదీన జరిగిన గ్రామసభలో అధికారులు తప్పుడు సర్వే చేసినందుకు తప్పుడు సర్వే వల్ల 308 కుటుంబాల కు ఇళ్ల స్థలాలు లేవని సర్వే చేశారని, ఇది తప్పుడు సర్వే వాళ్లందరికీ స్థలాలు ఉన్నాయని కనుక అధికారులు మళ్లీ రీ సర్వే చేసి వారికి తగు న్యాయం చేయగలరని మేము డిమాండ్ చేశాం. అలాగే 35 మంది కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఉండి అర్హుల జాబితాలో ఉన్నారు. కానీ నిజానికి ఈ 35 మందిలో కొంతమంది అనర్హులు ఉన్నారని వ్యాపార వర్గాలకు చెందిన వారు, ఇండ్లు ఉన్నవారు, గత ప్రభుత్వంలో 10 లక్షల దళిత బంధు పొందిన వారు ఉన్నారని అందుకే అధికారులు తప్పుడు సర్వే చేశారని కావున రి సర్వే చేయాలని మేము అధికారులు నిలదీసిన మాట వాస్తవమే, కానీ ఎక్కడ కూడా కాంగ్రెస్ పార్టీని విమర్శించలేదు. అలాగే కొంతమంది ప్రధాన ప్రతిపక్ష పార్టీ పేద జనాలకు అన్యాయం జరుగుతుంటే నిలదీయాల్సింది పోయి. అధికారులకు వత్తాసు పలకడం, నిలదీసిన పార్టీపై నిందలు వేయడం మానుకోవాలని హెచ్చరించారు. కమ్యూనిస్ట్ పార్టీని విమర్శించే నైతిక హక్కు నీకు లేదు.అధికారం కోసం ఎక్కడికైనా పరుగెత్తే అవసరం సిపిఐ పార్టీకి లేదన్నారు.దళితబంధు, బీసీ బంధు పేరుతో జనాన్ని మోసం చేసింది మీరు మీపార్టీ కాదా! ఇప్పటికైనా కమ్యూనిస్ట్ పార్టీపై ప్రేలాపణలు మానుకోవాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి,రేసు సురేందర్ మండల నాయకులు, దీకొండ మల్లేష్, మలిపెద్ది లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## మానిక్యారం యుపిఎస్‌కు జనగాం కోటేశ్వరరావు టీవీ వితరణ



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలంలోని మాణిక్యారం గ్రామపంచాయతీలో గల యుపిఎస్ కు డిసిసిబి డైరెక్టర్ జనగా కోటేశ్వరరావు 35 ఇంచుల టీవీని బహుకరించారు. వారి సేవా దృక్పథాన్ని తల్లిదండ్రులు పిల్లలు ఉపాధ్యాయులు ఆశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టివిఆర్ స్వామి, కాంప్లెక్స్ హెచ్ఎం లలిత పాఠశాల ఇచ్చాం రమేష్ అధ్యాపకులు రామకృష్ణ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాజా మాజీ కౌన్సిలర్ దంపతులను సన్మానించిన మహిళలు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** మున్సిపాలిటీ పరిధిలో 25వ వార్డులో కౌన్సిలర్ గా ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించిన తాజా మాజీ కౌన్సిలర్ ఎండీ సహేరా బేగం, యూసుబ్ దంపతులను వార్డు మహిళలు, అంగన్వాడీ టీచర్లు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూసుబ్ మాట్లాడుతూ తాము పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తమ వెన్నంటి ఉన్న మిత్రులకు శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక మహిళలు కటుకూరి అనూష, కొదురుపాక రాజకుమారి, సరోజ,విజయలక్ష్మి, రమ, కటుకూరి కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్స్, వార్డు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యధికారిణిపై చర్యలు తీసుకువాలని దీక్ష

### కలెక్టర్ ఆదేశాలతో దీక్ష విరమణ



**పినపాక, సూర్య( మేజర్ న్యూస్) –** వైద్యధికారిణి పై చర్యలు తీసుకువాలని పిహెచ్‌సి పినపాక సిబ్బంది చేస్తున్న నిరసన దీక్షలు రెండవ రోజున కూడా మధ్యాహ్నం వరకు కొనసాగినవి. రెండవ రోజు డిఎం హెచ్ఓ, పిఓ ఐటిడిఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ అధికారులుగా వైద్య , ఆరోగ్య శాఖ భద్రాచలం ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, డాక్టర్ స్పందన ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం అధికారి డాక్టర్ పై వస్తున్నా ఆరోపణలా పై పూర్తి విచారణలో భాగంగా వ్యక్తి గతంగా సిబ్బంది అందరితో వ్రాత పూర్వకంగా తీసుకోవడం జరిగింది. ఈ విచారణ నివేదికను డిఎం హెచ్ఓ ద్వారా పిఓ ఐటిడిఏ , కలెక్టర్ సమర్పిస్తామని, అవసరమైతే డైరెక్టర్ ఆఫ్ హెల్త్ హైదరాబాద్ గార్కి కూడా సమర్పిస్తామని పి హెచ్ సి సిబ్బందికి హామీ ఇవ్వడం వలన నిరసన దీక్షలను విరమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి కరకాగూడెం, జనాంపేట సిబ్బంది కూడా మద్దతుగా పాల్గొనడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ, ఐఎన్‌టియూసి నాయకులు గొంది వెంకటేశ్వర్లు, పిహెచ్‌సి సిబ్బంది హనుమంతు, సత్యమ్మ, శేషారత్నం, భవాని, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


# ఎటర్న సీడ్స్ వారి ఆధ్వర్యంలో మిరప తోటలో క్షేత్ర ప్రదర్శన

**–శ్రీ చరణ్ సీడ్స్ పాతర్లపాడు వారి సారధ్యంలో**

**–ముఖ్యఅతిథిగా ఎటర్న సీడ్స్ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండలం పరిధిలోని మేకల తండా గ్రామంలో రైతు బోడా పాప మిర్చి తోటలో మిర్చి తోటలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎటర్న సీడ్స్ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ మరియు శ్రీ చరణ్ సీడ్స్ ప్రొప్రైటర్ పులకాని ఉపేందర్ రెడ్డి అతిథులుగా రమేష్ రెడ్డి, హాజరై మాట్లాడుతూ ఎటర్న సీడ్స్ వారి నయనతార మిరప రకం రైతులను లాభాల బాటిలో ఉంచేలా తోడ్పడుతుంది అన్నారు ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రోగనిరోధక మరియు తెగుళ్ళను తట్టుకొనే శక్తి కలిగి ఉండడం ఎటర్న సీడ్స్ విత్తనాల యొక్క ప్రత్యేకత. ఈ రకం ఏపుగా పెరిగి కాయ రంగు,పరిమాణం మొదటి కోత నుండి చివరి కోత వరకు ఒకే విధంగా ఉంటుంది. కాయ పరిమాణంతో పాటు గింజలు ఎక్కువగా ఉండటం వల్ల పంట దిగుబడి అధికంగా ఉంటుంది అని, నాణ్యమైన విత్తనాలు అందించడంలో ఎటర్నా సీడ్స్ సంస్థ ఎప్పుడు ముందు ఉంటుందని పేర్కొన్నారు. రైతు బోడ పాపా మాట్లాడుతూ నేను వ్యాపారస్తుడిగా



కంటే రైతుగా ఉండటానికే ఎటర్నా సీడ్స్ వారి నయనతార ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఈ విత్తనాన్ని ఎంచుకోవడం ద్వారా పెట్టుబడి వ్యాయం తగ్గడంతో పాటు అధిక దిగుబడి వచ్చే విధంగా రైతుకి ఎంతో భరోసాగా ఉంటుంది ప్రస్తుతం తాను సాగుచేసిన రెండు ఎకరాలలో ఎకరానికి 35 నుండి 40 కింటాలు వరకు దిగుబడి వస్తుందని ఆనందం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఎటర్నా సీడ్స్ కంపెనీ ఎంప్లాయ్ గుగులోతు రమేష్ మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్షడప్పులు వేల గొంతులు సభను జయప్రదం చేయండి

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో నిర్వహించనున్నలక్ష డప్పులు వేల గొంతుల సభను జయప్రదం చేయాలని ఎంజేఎఫ్ (మాదిగ జర్నలిస్టుల ఫోరం)జాతీయ సలహాదారుడు జి.దేవేందర్ పిలుపునిచ్చారు.ఖమ్మం రూరల్ మండలంలోని అమ్మ ఫంక్షన్ హాల్ లో ఎంజేఎఫ్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు మట్టే దేవేందర్ అధ్యక్షతన మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు ఆవుల రామారావు,జిల్లా అధ్యక్షులు చేరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రతి గ్రామం,వాడ నుండి ప్రతి ఒక్కరూ డప్పు చేత బట్టి సభకు కదలాల న్నారు.ముప్పై ఏళ్ల వర్గీకరణ కల నెరవేరే సమయంలో ప్రత మాదిగ బిడ్డ లక్ష డప్పులు– వేల గొంతుల సభకి భారీగా హాజరు కావాలని కోరారు.అనంతరం కార్యక్రమం కార్యాచరణ రూపొందించారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకులు గుద్దేటి రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్టీ.కర్ణ,జిల్లా



సభ్యులు ఎం.నాగరాజు,సహాయక కార్యదర్శి బార్గవ్, పాలేరు ప్రధాన కార్యదర్శి పోలెపొంగు నాగరాజు,వడ్లముడి వెంకటేశ ్వర్లు,ఇరుగు శ్రీను,సైదులు,వీరకుమార్, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కలలు కని నిజం చేసుకోవాలి

**– ఎదులాపురంలో జిల్లా పరిషత్ విద్యార్థులకు ఐడిబిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో కంప్యూటర్ల వితరణ**

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

తమ జీవితంలో ఎంత ఉన్నత స్థాయిలో ఉండాలో అన్న కలలను కని విద్యార్థులు వాటిని నిజం చేసుకోవాలని ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఐడిబిఐ) జనరల్ మేనేజర్ వెంకటేష్ అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐడిబిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో 8 కంప్యూటర్లు,1 ఇన్వర్టర్ ను విత రణగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... విద్యార్థి దశ అనేది ఎంతో ముఖ్యమైనదని క్రమశిక్షణతో కూడిన జీవిత ఎదుగుదలకు సోపానంగా నిలుస్తుంది అన్నారు. కాబట్టి విద్యార్థులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి తల్లిదండ్రులు ఊరికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మున్ముందు కూడా పాఠశాలకు తమ తరఫునుంచి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందుతాయి అన్నారు. అనంతరం సిపిఐ జిల్లా దండి సురేష్ తో కలిసి ఉపాధ్యాయులు,బ్యాంకు వారు



కంప్యూటర్లు ఏర్పాటు చేసిన గదిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి, గొల్లగూడెం హెచ్ఎం ప్రసాద్ రావు , ఐడిబిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ , స్టాఫ్ రేపాకుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ధన్యవాదాలు తెలిపిన:- మాజీ కౌన్సిలర్ మరికంటి డేడీ కుమారి

**వైరా టౌన్ (సూర్య న్యూస్):-**



ఐదు సంవత్సరాల క్రితం స్థానిక పురపాలక సంఘ కౌన్సిలర్ గా నన్ను గెలిపించి నా గెలుపు కోసం కృషిచేసి ఐదు సంవత్సరాలుగా నాతోటి ప్రయాణం చేసి అన్ని రకాలుగా నాకు సహాయ సహకారాలు అందించి నన్ను ఆదరించిన అన్నదమ్ములకు అక్క చెల్లెళ్లకు పేరుపేరునా ధన్యవాదాలు . ఇకపై కూడా మీ అందరి ఆశీస్సులు ,ప్రేమాభిమానం,సహకారం నాపట్ల ఉండాలని మీ అందరికీ ఎటువంటి సేవ చేసే కార్యక్రమంలో నైనా నేను ముందుంటానని మీ అందరి శ్రేయస్సు కోసం కష్టపడతానని తెలిపారు.

# త్రిష అంటేనే విజయం..!

**– పేరుకు తగ్గట్టే ఆటలో రాణింపు**

**– అండర్ –19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీల్లో రాణిస్తున్న గొంగడి త్రిషకు మంత్రి పొంగులేటి అభినందన**

**– ప్రపంచం గర్వించస్థాయికి ఎదగాలని ఆకాంక్ష**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



త్రిష అంటేనే అచ్చమైన తెలుగులో విజయమని అర్థమని ఆ పేరుకు తగ్గట్టే అంతర్జాతీయ మహిళా క్రికెట్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష రాణిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగ ళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మలేషియాలో జరుగుతున్న అండర్–19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీలకు ఎంపికై తొలి మ్యాచ్ లోనే అద్భుతమైన ప్రదర్శన చేసిందని పేర్కొన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా భారతదేశానికి కూడా గర్వకారణమని తెలిపారు. అటు బ్యాటింగ్ ఇటు బౌలింగ్ లోనూ రాణించి ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచిందని కొనియాడారు. ఇంకా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రధాన మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక అవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## పనుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

**–క్షేత్ర స్థాయిలో ప్రతీ అధికారి అందుబాటులో ఉండాలి**

**–ఎంపీడీఓ.యం.యర్రయ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గ్రామ స్థాయి లో అన్ని శాఖల అధికారులు గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు.మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.గత నెలలో జరిగిన సమావేశంలో వచ్చిన అంశాల పై వాటి పరిష్కారాల ను అడిగి తెలుసుకున్నారు. శాఖల వారీగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని శాఖల పనులను శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల లో పనులలో వేగం పెంచాలని సూచించారు.పనుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.వసతి గృహాలలో విద్యార్థులకు అందించే మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం ను పర్యవేక్షించాలని అన్నారు. పారిశుద్యం పై అప్రమతంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలోమండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,ఈజీఎస్ ఏపీవో.ఆర్. సునిత,ఈసీ శేషగిరిరావు పంచాయతీ కార్యదర్శులు,టి ఏ లు,ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయి సహాయకులు పాల్గొన్నారు.